


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## గ్రేటర్ హైదరాబాద్

శనివారం 27 సెప్టెంబర్ 2025 పేజీలు 12


## బతుకమ్మ పండుగ...

# తెలంగాణ సాంస్కృతిక అస్తిత్వానికి ప్రతీక

- రవీంద్ర భారతిలో బతుకమ్మ ఆడి పాడిన మంత్రి సీతక్క
- సందడి చేసిన సాంస్కృతిక సారథి కళాకారులు
- రవీంద్రభారతిలో ఆరవ రోజు ఘనంగా బతుకమ్మ వేడుకలు



రవీంద్ర భారతి , మేజర్ న్యూస్ 26: తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతి వేదికగా బతుకమ్మ సంబరాలు ఆరవ రోజు కూడా ఘనంగా సాగాయి. తెలంగాణ సాంప్రదాయ వైభవాన్ని ప్రతిబింబించేలా సాంస్కృతిక సారథి కళాకారులు ఈ వేడుకల్లో పాల్గొని బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు. పూల సోయగాలతో అలంకరించిన బతుకమ్మ చుట్టూ మహిళలు సాంప్రదాయ గీతాలతో వాతావరణాన్ని కళకళలాడించారు. వేడుకలకు మంత్రి సీతక్క పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక అస్తిత్వానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నరసింహా రెడ్డి కళాకారులను అభినందిస్తూ.. తెలంగాణ సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడంలో బతుకమ్మ వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, సాంస్కృతిక సంఘాల ప్రతినిధులు, కళాకారులు పాల్గొని వేడుకలను వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో సాంస్కృతిక సారథి కార్యదర్శి విజయ్ కుమార్ తో పాటు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# హైడ్రా కూల్చివేతలు అన్యాయం : ఎమ్మెల్యే వివేకానంద



గాజులరామారం మేజర్ న్యూస్ : హైడ్రా బాధితులకు అండగా నిలుస్తామని, హైడ్రా కూల్చివేతలు అన్యాయమని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శుక్రవారం 125 గాజులరామారం డివిజన్ బాలయ్య నగర్, గాలి పోచమ్మ బస్తీలలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పర్యటించారు. ఇటీవల హైడ్రా అధికారులు కూల్చివేసిన ఇళ్లను, బాధితులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెక్కాడితే గానీ డొక్కాడని పేదవాళ్లు సర్వే నెంబర్ 307లో ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్న నివాసాలను, పండుగ పూట అధికారులు కూల్చివేయడం దారుణమన్నారు. ఈ కూల్చివేతలపై త్వరలోనే హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిసి పూర్తి సమాచారం అందజేసి నిజమైన బాధితులకు అండగా ఉండి వారికి న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా బస్తీల వాసులు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా

# మాగంటి సునీత గోపీనాథ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మాగంటి సునీత గోపీనాథ్, ను పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో, త్వరలో జరు గనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో, పార్టీలో సీనియర్ నేతగా, జూబ్లీ హిల్స్ ప్రజల అభిమాన నాయకుడిగా స్థానం సంపాదించుకున్న మాగంటి గోపినాథ్ సతీమణి మాగంటి సునీత కే ప్రాధాన్యతనిస్తూ వారిని అభ్యర్థిగా ఎంపిక చేశారు. తద్వారా.. చిత్తశుద్ధి కలిగిన నిస్వార్థ నేతగా, వారి నిబద్ధతను పరిశీలించిన మీదట, మాగంటి గోపీనాథ్ పార్టీకి, ప్రజలకు అందించిన సేవలకు గుర్తింపు గౌరవాన్నిస్తూ, జూబ్లీ హిల్స్ ప్రజల ఆకాంక్షల మేరకు దివంగత గోపీనాథ్ కుటుంబానికే అవకాశం ఇవ్వాలని కేసీఆర్ గారు ఈ నిర్ణయం తీసుకున్నారు.

## గ్రేటర్ వ్యాప్తంగా లీజు చెల్లింపులు

# ఈఎంఎస్ యాప్‌తో సులభతరం




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):పురపాలక మార్కెట్లు, షాపింగ్ కాంప్లెక్సులు, మోడల్ మార్కెట్లు, లీజు భూములు వంటి ఆస్తుల నిర్వహణను మరింత ప్రభావవంతంగా నిర్వహించడానికి జీహెచ్ఎంసీ ఆధునిక డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది.'ఎస్టేట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఈఎంఎస్)' పేరుతో రూపొందించిన ఈ యాప్‌ను సెప్టెంబర్ 24న జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రారంభించారు.కమిషనర్ ఆర్.వి. కర్నన్, కమిటీ సభ్యులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈఎంఎస్ ద్వారా లీజుదారులు తమ లీజు చెల్లింపులు, అద్దె మొత్తాలను ఆన్‌లైన్‌లోనే సులభంగా చెల్లించవచ్చు.దీనివల్ల పారదర్శకత, జవాబుదారీతనం, వ్యవస్థలో సమర్థత పెరగనుంది. మానవ జోక్యం తగ్గి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలు అందుతాయి.వినియోగదారుల ఫ్రెండ్లీగా రూపొందించిన ఈ యాప్‌లో డిమాండ్, కలెక్షన్, బ్యాలెన్స్ (DCB) వివరాలు రియల్‌టైమ్‌లో కనిపిస్తాయి. ఫీల్డ్ స్థాయి నుంచి హెడ్ ఆఫీస్ వరకు మానిటరింగ్‌కు ఇది దోహదపడుతుంది.పురపాలక ఆస్తుల నిర్వహణను బలోపేతం చేయడం, ప్రభావంతంగా నిర్వహించడంలో ఈ డిజిటల్ వేదిక కీలకంగా నిలవనుందని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ తెలిపారు.

# గీతంలో ఘనంగా ప్రారంభమైన ప్రిన్సిపాల్స్ కొలోక్వియం

## పీఎస్ పీఏ సహకారంతో నిర్వహణ, దేశవ్యాప్తంగా తరలి వచ్చిన 150 మంది ప్రధానోపాధ్యాయులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: జాతీయ పాఠశాల ప్రిన్సిపాల్స్ శిఖరాగ్ర సదస్సు ప్రిన్సిపాల్స్ కొలోక్వియం-2025 పేరిట హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం ప్రారంభమైంది. ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ (పీఎస్ పీఏ) సహకారంతో నిర్వహిస్తున్న ఈ రెండు రోజుల సంగోష్ఠిలో పాల్గొనేందుకు గాను దేశవ్యాప్తంగా ఉన్న సీబీఎస్ఈ, ఐబీ, జాతీయ పాఠశాలలకు చెందిన 150 మంది ప్రిన్సిపాల్స్ తరలివచ్చారు. 'ఉన్నత విద్యను తిరిగి ఊహించుకోవడం: నాయకత్వం, విధానం, ఆచరణ' ఇతివృత్తంతో నిర్వహిస్తున్న ఈ సదస్సులో బలమైన విద్యా పర్యావరణ వ్యవస్థ కోసం పాఠశాలలు, ఉన్నత విద్య, పరిశ్రమలను అనుసంధానించే కార్యాచరణపై చర్చించనున్నారు.తొలుత, పీఎస్ పీఏ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ స్వాగత ప్రసంగం చేయగా, గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ ఈ రెండు రోజుల కార్యక్రమ వివరాలను తెలియజేశారు. హైదరాబాదులోని రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి బోధమయానంద ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై 'వేగంగా మారుతున్న ప్రపంచంలో నీతి,విలువలతో నడిచే నాయకత్వం' అనే అంశంపై ప్రసంగించారు. '2047కి అభివృద్ధి చెందిన భారత్ ను రూపొందించడం: పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలను సమన్వయం చేయడం' అనే అంశంపై గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు ఉపన్యసించారు. తదుపరి తరం శాస్త్రవేత్తలను పెంపొందించడం: పాఠశాలల్లో ఉత్సుకత, ఆవిష్కరణలను ప్రోత్సహించడం' అనే అంశంపై ఐఐటీ ఢిల్లీ ప్రొఫెసర్ సయ్యద్ ఇ. హస్నైన్ ప్రసంగించారు. 'బలమైన పునాదులను నిర్మించడం: పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, పరిశ్రమల భవిష్యత్తును ఎలా రూపొందిస్తాయి' అనే అంశంపై లోక్ సత్తా వ్యవస్థాపకుడు డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు, ఎన్ఎస్ఏబీ సభ్యుడు డాక్టర్ జి. సతీష్ రెడ్డి 'జాతీయ అభివృద్ధి కోసం సైన్సు, టెక్నాలజీని ఉపయోగించడం'పై ఉపన్యసించారు. 'డిజిటల్ భవిష్యత్తు కోసం విద్యా నాయకులను శక్తివంతం చేయడం'పై పాన్ ఫిష్ సొల్యూషన్స్ ముఖ్య కార్యనిర్వహణాధికారి డాక్టర్ అనురాధరావు తన ఆలోచనలను పంచుకున్నారు. గ్రీస్ విద్యావేత్త, పరిశోధకురాలు డాక్టర్ రాయినా లాంపా 'స్టెమ్ విద్యలో సాంకేతికత, ఆవిష్కరణలు పెంచడం' అనే అంశంపై ప్రసంగించారు. జ్యోతి ప్రజ్వలనతో ఆరంభమైన ఈ సంగోష్ఠిలో ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, డీన్-కోర్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి కూడా తన అనుభవాలను పంచుకున్నారు. పాఠశాల నుంచి స్థిరమైన ఉపాధి వరకు ప్రయాణంలో ఉన్న అవరోధాలపై ఆలోచింపజేసే చర్చ జరగ్గా, విద్యా ఆడిటర్ డాక్టర్ సవిత లక్ష్మణ్ సమన్వయం చేశారు. ఇక చల్లని సాయంత్రం ఆహ్లాదకరమైన సంగీతం, పలు కథనాలు, సంభాషణలతో ఒకరిని మరొకరు పరిచయడం చేసుకోవంతో తొలిరోజు సంగోష్ఠి ముగిసింది.

# 28న ఆప్ పార్టీ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

## పార్టీ కార్యాలయంలో బతుకమ్మ పండుగ పోస్టర్ ఆవిష్కరణ

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఈనెల 28న రోటరీ క్లబ్ పార్కులో అమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో జరిగే బతుకమ్మ వేడుకల పోస్టర్ ను పార్టీ మహిళా నేతలు శుక్రవారం రాష్ట్ర కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ వేడుకలను విజయవంతం చేయడానికి మహిళలు కదిలి రావాలని పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ.. బతుకమ్మ తెలంగాణ సంస్కృతిలో భాగమని అన్నారు. పువ్వులను పూజించే సంస్కృతి తెలంగాణ సొంతమని తెలిపారు. ఈ సంబరాలు సాయంత్రం ఐదు గంటలకు మొదలవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులతోపాటు నటి నటులు గాయత్రీ గుప్తా, మహతి, రాంకీ, సప్తగిరి, సంపూర్ణేష్ బాబు, దువ్వాడ శ్రీనివాస్ మాధురి తదితరులు పాల్గొంటారని రాష్ట్ర మాజీ మహిళా అధ్యక్షురాలు హేమ జిల్లోజు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుర్ర



రాము గౌడ్, అన్సారీ, దర్శనం రమేష్, శివాజీ, దేవిక, రమ్య గౌడ్, డాక్టర్ ఎంఏ బేగ్, తదితరులు పాల్గొన్నారు

# సాంస్కృతిక సారధి కళాకారుల సమస్యల పరిష్కారానికి కృషి : మంత్రి జూపల్లి కృష్ణా రావు



రవీంద్రభారతి, మేజర్ న్యూస్ 26 : తెలంగాణ సాంస్కృతిక సారధి ఉద్యోగుల క్రమబద్ధీకరణ, ప్రతినెల ఒక నిర్ణీత తేదిన వేతనాలు, పీఆర్సీ అమలు, వాహన సదుపాయం, తదితర సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం రవీంద్రభారతిలో తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సారథి కళాకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాంస్కృతిక సారథి కళాకారులకు హెల్త్ కార్డులు,, మృతిచెందిన కళాకారుల కుటుంబాలకు పరిహారం, మెటర్నిటీ లీవులు, ఏరియర్స్, ఇందిరమ్మ ఇండ్లు, బస్ పాసులు వంటి అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. కళాకారులకు జిల్లాకో వాహనం, దానికి మైక్ సిస్టం సదుపాయాన్ని కల్పించేందుకు కృషి చేస్తానని హామీనిచ్చారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సాంస్కృతిక సారథులు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, సామాజిక రుగ్మతలపై అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం తెలంగాణ ప్రజా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై రూపొందించిన పాటల సీడీని మంత్రి జూపల్లి ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా.ఏనుగు నర్సింహా రెడ్డి, సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ డా. వెన్నెల గద్దర్, కళాకారులు పాల్గొన్నారు.

# ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి



హయత్ నగర్, మేజర్ న్యూస్: భారీ వర్షాలకు మునుగుతున్న తమ కాలనీలో శాశ్వత పరిష్కారం చూపాలని హయత్ నగర్ డివిజన్ బంజారా కాలనీ, అంబేద్కర్ నగర్ కాలనీవాసులు శుక్రవారం ఎమ్మెల్యే, ఎమ్మార్వో, ఈస్ట్ జోన్ కమిషనర్, జిల్లా కలెక్టర్, టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ కు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షం కురిస్తే చాలు తమ కాలనీలో మోంపుకు గురవుతున్నాయని, దీనివల్ల ఇక్కడ నివాసం ఉంటున్న ప్రజలు ఎంతో నష్టపోవాల్సి వస్తుందన్నారు. తమ కాలనీలోని నష్టపోయిన కుటుంబాలకు ఆర్థిక సాయం చేయాలని కోరారు. వరద నుంచి శాశ్వత పరిష్కారం చూపాలని వినతి పత్రాల్లో కోరారు. కార్యక్రమంలో బంజారా సేవా సమితి ప్రెసిడెంట్ నాయక్, హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ ధనావత్ శ్రీనివాస్ నాయక్, రవీందర్, కొర్ర పాండు తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి క్రిమినల్ కోర్టులో ఉత్సాహంగా బతుకమ్మ వేడుకలు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: నాంపల్లి క్రిమినల్ కోర్టు ఆవరణలో గురువారం బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. నిత్యం వృత్తిపరమైన తీరిక లేకుండా ఉండే మహిళా న్యాయవాదులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని కోర్టు ఆవరణను పూల సుగంధాలతో పరిమళింపజేశారు .బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవి కిషోర్, ప్రధాన కార్యదర్శి రమణ గౌడ్ ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.. ముఖ్య అతిథులుగా ఎమ్.ఎ.స్.జె. సురేష్, న్యాయమూర్తులు జస్టిస్ నందా, జస్టిస్ రేణుక యారా, జస్టిస్ జువ్వాడి శ్రీదేవి, జస్టిస్ మాధవి హాజరై వేడుకలకు ప్రత్యేక శోభ తీసుకొచ్చారు.సాంప్రదాయ వస్త్రధారణలో మెరిసిన మహిళా న్యాయవాదులు తమ కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ సందడి చేశారు. మహిళా న్యాయవాదుల ఆనందోత్సాహానికి పురుష న్యాయవాదులు కూడా తోడయ్యారు. బతుకమ్మ చుట్టూ ఆడిన కోలాటాలు కోర్టు ఆవరణలో పండుగ వాతావరణాన్ని సృష్టించాయి. ఈ కార్యక్రమంలో మహిళా న్యాయవాదులు స్రవంతి, పవర్ సింగ్, పద్మావతి, ఆశ, సుజాతలతో పాటు పురుష న్యాయవాదులు కిరణ్, శ్రీనాథ్, నాగేందర్, కొండా రెడ్డి, త్రిగునాత్మ, జంగన్న, పట్లోల అశోక్ రెడ్డి, తిరుపతి వర్మ, అమర్ గుప్తా, శావుకారి శ్రీనివాస్, చౌహన్, మల్లేష్, చింతల కృష్ణ , జక్కుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ు "ప్రపంచంలో పూలతో భగవంతుణ్ణి పూజించే ఏకైక సాంప్రదాయం మన తెలంగాణలోని బతుకమ్మ పండుగ అని, ఈ పండుగలో మహిళను మణి రూపిణిగా, లక్ష్మీదేవి రూపంలో కొలుస్తారన్నారు.. జీవనానికి ఆనందం నింపే బతుకమ్మ పండుగను సంబరంగా జరుపుకోవడం గర్వకారణం" అని పేర్కొన్నారు.

# దళిత బహుజనుల మధ్య ఐక్యత ఉండాలి

## ఎన్డీఎస్ఎఫ్ చైర్మన్ వడ్లమూరి కృష్ణ స్వరూప్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : దేశంలోని దళిత బహుజన రాజకీయ శక్తుల ఐక్యత ద్వారానే దళితులకు రాజ్యాధికారం దక్కుతుందని, లేకపోతే బానిసత్వం తప్పదని జాతీయ ప్రజాస్వామిక లౌకిక కూటమి (ఎన్డీఎస్ఎఫ్) చైర్మన్, దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ హెచ్చరించారు.ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కాన్ఫిడరేషన్ చైర్మన్, ప్రొఫెసర్ డా.వి.ఎల్.రాజు అధ్యక్షతన శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఎన్డీఎస్ఎఫ్ 5వ వార్షికోత్సవ మహాసభ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వడ్లమూరి కృష్ణ స్వరూప్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీల నాయకత్వంలో పని చేస్తున్న వివిధ రాజకీయ పార్టీల ఐక్యతతో పొలిటికల్ పవర్ సాధన కోసం ఉమ్మడిగా మనువాద దోపిడీ పార్టీలపై రాజకీయ పోరాటం చేయనున్నట్లు తెలిపారు.దేశం, రాష్ట్రంలో రాజ్యాంగానికి వ్యతిరేకంగా పరిపాలన కొనసాగుతుందని విమర్శించారు.మనువాదం నుండి దేశాన్ని, రాష్ట్రాలను కాపాడుకోవాలన్నారు.ఎన్నికల్లో ఈవీఎంలు వెంటనే రద్దు చేసి, బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో తమ ఎన్డీఎస్ఎఫ్ అభ్యర్థిని బరిలోకి దించుతున్నట్లు తెలిపారు.మనువాద పార్టీలకు ప్రత్యామ్నాయంగా ఎన్డీఎస్ఎఫ్ ఎదుగుతుందని, మూడో ప్రత్యామ్నాయంగా ఎన్డీఎస్ఎఫ్ ఎన్నికల బరిలో నిలబడుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు జె.ఎన్.రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క దేవేందర్ రావు, చిప్పరి సుబ్బారావు, మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలు ఎన్.రోజాలీలా, ముస్లిం రైట్స్ ఫోరం అధ్యక్షులు షేక్ బాషా, ఆల్ ఇండియా షెడ్యూల్డ్ క్యాస్ట్ కౌన్సిల్ ప్రధాన కా?



కర్మన్ ఘాట్ శ్రీ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల లో భాగంగా 5వ రోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు... కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్....

## సాయుధ రైతాంగ తొలి పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ : బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ సాయుధ రైతాంగ తొలి పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని టిపిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఆమె జయంతిని పురస్కరించుకొని కూకట్ పల్లి మూసాపేటలో గల ఆమె విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుష్టశక్తులపై ఐలమ్మ పోరాటాన్ని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, తూము వేణు, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, యాదగిరి, సత్యనారాయణ, నరసింహ యాదవ్, రాజు, తూము సంతోష్, శివ చౌదరి, శ్రావణ్ పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమానికి చాకలి ఐలమ్మ దిక్సూచి.. వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి తెలంగాణ ఉద్యమానికి దిక్సూచి అని.. ఆమె బలిదానం ప్రతి తరానికి మార్గదర్శకం అని భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. కూకట్ పల్లి రజక సంఘం ఆధ్వర్యంలో తూర్పు కమాన్ వద్ద నిర్వహించిన చాకలి ఐలమ్మ కు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని ఆమె విగ్రహానికి పూలమాల నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సమాజం స్త్రీ శక్తి, ధైర్యం, సమానత్వం, న్యాయం కోసం కదిలే ప్రతి క్షణంలో చాకలి ఐలమ్మ అని అన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటం నిప్పుకణిక చిట్యాల ఐలమ్మ

## కార్పొరేటర్ మేకల సునీతరాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఇక్కడి ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచా నికి చాటి చెప్పిన ధీరవనిత చిట్యాల ఐలమ్మ అని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని జ్యోతి నగర్ గ్రౌండ్ లోని ఆమె విగ్రహానికి రజక సంఘం ప్రతినిధులతో కలిసి కార్పొరేటర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆనాడు భూస్వాముల నియంతృత్వం, పెత్త నంపై పోరాటం చేసి వెట్టి చాకరి నుంచి విముక్తి కల్పించిన నిప్పుకణిక చాకలి ఐలమ్మ అని ఆమె పోరాట స్ఫూర్తిని కొనియా డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత మేకల రాముయాదవ్, రజక సంఘం నాయకులు, డివిజన్ బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేఎల్ హెచ్ బాచుపల్లిలో ఘనంగా ఇంటర్నల్ స్మార్ట్ ఇండియా హాకథాన్ 2025




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : కేఎల్ హెచ్ బాచుపల్లి క్యాంపస్‌లోని ఎంట్రప్రెన్యూర్షిప్ అండ్ డెవలప్మెంట్ సెల్ ( ఆధ్వర్యంలో ఇంటర్నల్ స్మార్ట్ ఇండియా హాకథాన్ 2025 విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థుల ఆవిష్కరణ, సృజనాత్మకత, సమస్యల పరిష్కార నైపుణ్యాలను ప్రోత్సహించే వేదికగా ఈ 24 గంటల హాకథాన్ నిలిచింది. మొత్తం 612 మంది విద్యార్థులు (275 మంది బాలికలు, 337 మంది బాలురు) పాల్గొన్న ఈ ఇన్నోవేషన్ మరాథాన్‌లో స్మార్ట్ ఆటోమేషన్, మెడిటెక్, గ్రీన్ టెక్నాలజీ, బ్లాక్‌చెయిన్, స్మార్ట్ ఎడ్యుకేషన్ వంటి రంగాల్లో సరికొత్త పరిష్కారాలు అభివృద్ధి చేశారు. బీ.టెక్, బీసీఏ, ఎంసీఏ విద్యార్థులు రోబోటిక్స్, వ్యవసాయం, పర్యాటకం, అంతరిక్ష సాంకేతికత వంటి విభిన్న థీమ్‌లలో ప్రాజెక్టులు రూపొందించారు. ప్రతి జట్టులో ఒకరు తప్పనిసరిగా బాలిక ఉండటంతో సమానత్వం, సమావేశ భావన పెరిగింది. పోటీ మూడు దశల్లో ఐడియా ప్రెజెంటేషన్, కాన్సెప్ట్ రిఫైన్మెంట్, ప్రోటోటైప్ డెవలప్మెంట్ సాగగా, చివర్లో తయారైన ప్రోటోటైప్‌లను ప్రొఫెసర్లు, పరిశ్రమ నిపుణులతో కూడిన జ్యూరీ సమీక్షించింది. విద్యార్థుల సాంకేతిక ప్రతిభ, జట్టు భావనను జ్యూరీ ప్రశంసించింది. పలువురు ప్రతిపాదనలు వాస్తవ ప్రపంచంలో అమలు చేయదగినవిగా నిలిచాయి. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్. కోటేశ్వరరావు మార్గదర్శకత్వంలో, ఫ్యాకల్టీ మరియు విద్యార్థి వాలంటీర్ల సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ డి సి యాజమాన్యం మాట్లాడుతూ, "స్మార్ట్ ఇండియా హాకథాన్ విద్యార్థులలో సృజనాత్మకత, క్రిటికల్ థింకింగ్ పెంపొందించడమే కాక భవిష్యత్తు కోసం వారిని సిద్ధం చేస్తుంది" అన్నారు. విజేతలైన జట్లు కేఎల్ హెచ్ బాచుపల్లి తరఫున జాతీయ స్థాయి స్మార్ట్ ఇండియా హాకథాన్ 2025లో తమ పరిష్కారాలను ప్రదర్శించనున్నారు.

**IN THE COURT OF THE HONBLE II ADDL JUNIOR CIVIL JUDGE-CUM- II ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS MEDCHAL- MALKAJIGIRI COURT AT: MALKAJIGIRI**
O.S.NO: 716 OF 2025
Between:
1. Smt A Mary Lavina, W/o Late F Anand, Age 53 yrs Occ House hold, H.No.14-168/1/2,Raja Srinivasa Nagar, Opp:Andhra Bank Lane, Rangareddy, Hyderabad-500 047. 2. Anand Monica, D/o. Late F Anand, Age 32 yrs Occ: Pvt. Empl., R/o. H.No.14-168/1/2,Raja Srinivasa Nagar, Opp:Andhra Bank Lane, Ranga reddy,Hyderabad-500 047. 3. Anand Cynthia, D/o. Late F Anand, Age 30 yrs Occ: Pvt. Empl., R/o. H.No.14-168/1/2, Raja Srinivasa Nagar, Opp:Andhra Bank Lane, Rangareddy,Hyderabad-500 047. ...Plaintiffs
AND
1. The Tahsildar Malkajgiri Mandal, Medchal-Malkajgiri.
2. All others Concerned ..Defendants
To
All others concerned
This is to bring to your notice that the above-named Plaintiff has filed SUIT FOR DECLARATION TO DECLARE THE PLAINTIFFS AS THE LEGAL-HEIRS OF THE DECEASED Late F Anand,vide O.S. No. 716 of 2025, on the file of The II ADDL JUNIOR CIVIL JUDGE-CUM-II ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS MEDCHAL-MALKAJIGIRI COURT AT: MALKAJIGIRI, and the matter is posted on 04-11-2025 at 10:30 AM. It is hereby informed those having any claims/ objection, may bring them before the court on above mentioned date failing which the matter will be heard exparte.
THOMAS LLOYD, GAURAV KWATRA, SHAIK ATHAR PARVEZ,
T. Seshagiri & Syed Mudassar Nazar
ADVOCATES
# 5-9-314/1, First Floor, St. Joseph Cathedral, Gunfoundry, Hyderabad-1,
Cell: 9849179263

# మాస్కోలో ప్రపంచ పర్యాటక దినోత్సవం

## - భారతీయ పర్యాటకులకు ఆత్మీయ స్వాగతం





హైదరాబాద్, మేజర్ న్యూస్ : ప్రపంచ పర్యాటక దినోత్సవం కోసం రష్యాలోని ప్రధాన పర్యాటక నగరం మాస్కో సిద్ధమవుతుంది. సెప్టెంబర్ 27వ తేదీ ప్రపంచ పర్యాటక దినోత్సవం. అయితే, మాస్కో ప్రతి సంవత్సరం తన పర్యాటక వసతులను, సేవలను మెరుగుపరుస్తూ వస్తోంది. 2025 మొదటి త్రైమాసికంలోనే సుమారు 18,000 మంది భారతీయ పర్యాటకులు మాస్కోను సందర్శించారు. ఇది గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 1.5 రెట్లు ఎక్కువ. మాస్కో భారతీయ పర్యాటకులకు మరింత ఆకర్షణీయమైన గమ్య స్థానంగా మారుతుంది. ప్రతి సీజన్‌తో ఈ స్థానం మరింత బలపడుతోంది. ముఖ్యంగా ఢిల్లీ – మాస్కో మార్గంలో ప్రతి రోజు నేరుగా విమాన సౌకర్యం ఉండటం దీనిని మరింత ప్రోత్సహిస్తోంది. రష్యా – భారత దేశాల మధ్య ఉన్న దీర్ఘకాలిక స్నేహం, మాస్కో నగరంలో భారతీయ పర్యాటకులకు అందించే ఆత్మీయ ఆతిథ్యం ఒక కారణంగా చెప్పవచ్చు. ఈ వేసవిలో నగరం అంతా భారత్‌కు అనుకూల పలు కార్యక్రమాలు నిర్వహించారు. వీటిలో ముఖ్యంగా భారత్ ఉత్సవం. ఇది నగరంలోని మనేజ్నయా స్క్వేర్‌లో 'సమ్మర్ ఇన్ మాస్కో' ప్రాజెక్ట్‌లో భాగంగా జరిగింది. ఈ ఉత్సవంలో సందర్శకులు యోగ సాధన, హిందీ భాషా పాఠాలు, కథక్, ఒడిస్సి నృత్య శైలులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. బాలీవుడ్ సంస్కృతి, భారతీయ వంటకాలు, ఫోటో జోన్లు ప్రత్యేకంగా నిలిచాయి. అతిథులు చీరలు ధరించడం, మెహందీ డిజైన్‌లు వేయించుకోవడం, భారతీయ సంప్రదాయ కళాకృతులను ఆస్వాదించడం వంటి కార్యక్రమాలలో భాగం అయ్యారు. ప్రతి సంవత్సరం భారత రాయబార కార్యాలయం మాస్కోలో నిర్వహించే యోగ దినోత్సవం విశేషంగా ఆకట్టుకుంటోంది. 2025లో ఈ వేడుక మిచురిన్స్కి గార్డెన్ వీడీఎన్ఖెచ్ లో జరిగింది. భారత రాయబార కార్యాలయం ఆహ్వానించిన 15 పైగా యోగా పాఠశాలలు ఇందులో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమానికి ఏడు వేల మందికి పైగా సందర్శకులు హాజరయ్యారు. మాస్కోలో నిర్వహించే స్పోర్ట్స్ వీకెండ్స్ ప్రోగ్రామ్‌లో పార్కులు, ఇతర ప్రాంగణాల్లో యోగ తరగతులు అందిస్తున్నారు. 2025లో మాస్కో నగరం పార్కుల్లో రెండో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవాన్ని నిర్వహించింది.

**IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD**
0.S.NO 4041 OF 2025
Between:
Indira Mehta ...Plaintiff
AND
1. The Tahsildar, Musheerabad Mandal, Hyderabad
2. All Concerned
...Defendants
To,
All Concerned
..Defendant No.2
Whereas the Plaintiffs above named have filed the suit for declaration that they are the only legal heirs of deceases Late Indira Mehta died on 08-07-2025. Any person or persons having any objections in the above suit may appear before above said Hon'ble Court on 2 3 - 10-2025 at 10:30 AM in person or by an Advocate, failing which the Hon'ble Court will proceed with the matter as per law.
Sd/- **Smt. Danam Renuka**
Advocate,
H.No.1-10-191/A/2 Ashok nagar,Hyderabad,
Cell No.9666077116

**IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD**
O.S.NO.3538 OF 2025
Between:
Devendra Mehta & others
...Plaintiffs
AND
1. The Tahsildar, Musheerabad Mandal, Hyderabad
2. All Concerned
...Defendants
To,
All Concerned
..Defendant No.2
Whereas the Plaintiffs above named have filed the suit for declaration that they are the only legal heirs of deceases Late Pradeep Kumar Mehta died on 16-01-2017. Any person or persons having any objections in the above suit may appear before above said Hon'ble Court on 30-10-2025 at 10:30 AM in person or by an Advocate, failing which the Hon'ble Court will proceed with the matter as per law.
Sd/- **Smt. Danam Renuka**
Advocate,
H.No.1-10-191/A/2 Ashok nagar,Hyderabad,
Cell No.9666077116

# ప్రతి ఇంటికీ ఉపశమనం పాల ఉత్పత్తులపై జీఎస్టీ 2.0 సంస్కరణ ప్రభావం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : దేశంలోని ప్రతి కుటుంబాన్ని నేరుగా తాకే విధంగా వస్తు సేవల పన్ను (జీఎస్టీ) 2.0 సంస్కరణలు అమలులోకి వచ్చాయి. "ఈ సంస్కరణలు ప్రతి కుటుంబం ప్రతిరోజూ అనుభవించే ఉపశమనంగా నిలుస్తాయి. ముఖ్యంగా పాలు, పెరుగు, పనీర్, నెయ్యి, ఐస్‌క్రీమ్ వంటి పాల ఉత్పత్తులపై పన్ను తగ్గింపులు ప్రతి ఇంటి బడ్జెట్‌ను తేలిక చేయనున్నాయి" అని హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ సీఈవో శ్రీదీప్ కేశవన్ తెలిపారు. జీఎస్టీ 2.0 ప్రధాన మార్పులు సెప్టెంబర్ 3న జీఎస్టీ కౌన్సిల్ చరిత్రాత్మక నిర్ణయాన్ని ప్రకటించింది. సెప్టెంబర్ 22 నుంచి అమలులోకి వచ్చిన ఈ సంస్కరణల ప్రకారం, ఇంతవరకు 12 శాతం లేదా 18 శాతం పన్ను విధించబడిన అవసరమైన ఉత్పత్తులు ఇప్పుడు కేవలం 5% పన్నుతో లభిస్తాయి. కొన్ని ప్రాథమిక ఆహార పదార్థాలను పూర్తిగా మినహాయించారు. ఇకపోతే లగ్జరీ, సిగరెట్లు, మద్యం వంటి సిన్‌సరుకి 40 శాతం పన్ను విధించారు. ప్రతిరోజూ వినియోగించే ఉత్పత్తులలో డెయిరీ ఉత్పత్తులు ప్రత్యేక స్థానం కలిగి ఉన్నాయి. భారత్‌లోని ప్రతి కుటుంబం రోజూ పాలు, పెరుగు, పనీర్, నెయ్యి లేదా ఇతర పాల ఉత్పత్తులను తప్పనిసరిగా వినియోగిస్తుంది. అందువల్ల వీటిపై జీఎస్టీ తగ్గింపు నేరుగా ప్రతి ఇంటికి ఉపశమనాన్ని అందిస్తుంది. పనీర్: ఇంతవరకు బ్రాండెడ్ పనీర్‌పై 5 శాతం పన్ను ఉండగా, అన్‌బ్రాండెడ్ పనీర్ పన్ను లేకుండా లభించేది. దీంతో నాణ్యతలేని ఉత్పత్తులు ఎక్కువగా వినియోగంలోకి వచ్చాయి. ఇప్పుడు బ్రాండెడ్ పనీర్‌ను కూడా పన్ను మినహాయింపులోకి తీసుకొచ్చారు. కిలోకి సుమారు 30 వరకు ధర తగ్గనుంది. దీంతో కుటుంబాలకు ఏటా 600 వరకు ఆదా అవుతుంది. రూ.62,000 కోట్ల మార్కెట్లో కేవలం 6 శాతం ఉన్న ఆర్గనైజ్డ్ సెక్టార్ మూడు సంవత్సరాల్లో మూడు రెట్లు పెరుగుతుందని అంచనా. నెయ్యి : లీటరుకు 50%-%70 వరకు తగ్గుతుంది. కుటుంబాలు ఏటా సగటున 1,200 వరకు ఆదా చేసుకోగలవు. ధరల పెరుగుదల వల్ల తగ్గుతున్న వినియోగం మళ్లీ పెరుగుతుంది. గ్రీ మార్కెట్‌లోని ఉత్పత్తులు ఆర్గనైజ్డ్ సెక్టార్ వైపు మళ్లే అవకాశముంది. యు హెచ్ టి పాలు: ప్రస్తుతం కేవలం 2.5 శాతం మార్కెట్ షేరు ఉన్న ఈ విభాగం, పన్ను మినహాయింపుతో 5% వరకు పెరగవచ్చు. దీంతో ఇది 20,000 కోట్ల కేటగిరీగా విస్తరించనుంది. ముఖ్యంగా 2, 3, 4 టియర్ నగరాల్లో మరియు గ్రామీణ ప్రాంతాల్లో యు హెచ్ టి పాల వినియోగం పెరిగే అవకాశం ఉంది. ఐస్‌క్రీమ్: ఇంతవరకు 18 శాతం పన్ను ఉండగా, ఇప్పుడు కేవలం 5% మాత్రమే. భారతీయుల వార్షిక వినియోగం ఒక్కొక్కరికి 1.2 లీటర్లుగా ఉండగా, చైనాలో ఇది 4.3 లీటర్లు, అమెరికాలో 21 లీటర్లు. ధరలు తగ్గడంతో మూడు సంవత్సరాల్లో మార్కెట్ 23,000 కోట్ల నుంచి 50,000 కోట్లకు చేరవచ్చు. సగటు కుటుంబ త్రైమాసిక ఖర్చులు 2022లో 42,000 నుంచి 2025లో 56,000కి పెరిగాయి. కానీ వాటిలో 24 శాతం మాత్రమే కిరాణా సరుకులకు వెళ్తోంది. విద్య, వైద్య ఖర్చులు, అప్పుల చెల్లింపులు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రతిరోజూ వినియోగించే పాల ఉత్పత్తులపై పన్ను తగ్గింపులు కుటుంబాలకు నిజమైన ఊరటనిస్తాయి. నవరాత్రి, దీపావళి ముందు ఈ నిర్ణయం రావడంతో పాలు, నెయ్యి, పనీర్ వంటి ఉత్పత్తుల వినియోగం 15%-%25 శాతం పెరిగే అవకాశం ఉంది. ధరలు సగటున 7 శాతం వరకు తగ్గనున్నాయి. గతంలో 2005లో మహారాష్ట్రలో వాట్ తగ్గించిన తర్వాత ప్యాకేజ్డ్ ఫుడ్స్ 7 శాతం వృద్ధి సాధించాయి. అలాగే 2018లో జీఎస్టీ సరళీకరణ తర్వాత ఈ-కామర్స్ 20 శాతం వృద్ధి సాధించింది. అంటే పన్ను తగ్గింపులు నేరుగా డిమాండ్ పెరుగుదలకు దారి తీస్తాయి జీఎస్టీ 2.0 కేవలం పన్ను మార్పు మాత్రమే కాదు. ఇది పోషకాహారం సురక్షితంగా అందేలా చేస్తుంది, రైతుల ఆదాయాన్ని పెంచుతుంది, నాణ్యమైన ఉత్పత్తులను ప్రోత్సహిస్తుంది, ప్రతి కుటుంబ ఖర్చును తగ్గిస్తుంది. పాల ఉత్పత్తులు ఈ సంస్కరణల ముఖచిత్రంగా నిలుస్తున్నాయి. "ప్రతి ఇంటి బడ్జెట్‌ను తేలిక చేయడమే కాకుండా, రైతులకూ, వ్యాపారానికీ సమాన లాభాలను కలిగించే సంస్కరణ ఇది. డెయిరీ రంగంలో పన్ను తగ్గింపులు దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త శక్తినిస్తాయి" అని శ్రీదీప్ కేశవన్ వివరించారు.

# కాలనీలలో కార్పొరేటర్, అధికారుల పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : వర్షాలకు నాలాలు, బాక్స్ డ్రైన్ లు క్లీనింగ్ పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన, డివిజన్ పరిధి లోని పీవీఎన్ కాలనీ, సత్తిరెడ్డి నగర్, సత్య రాఘవేంద్ర కాలనీలలో అధికారులతో కలిసి పర్యటించారు. నాలా, బాక్స్ డ్రైనేజీ లు బ్లాక్ అయిన ఏరియాలలో క్లీనింగ్ పనులను కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన, స్థానికంగా నెలకొన్న సమస్యలను ఇక్కడి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వర్షాలు విపరీతంగా కురుస్తు న్నందునా ఎదరవుతున్న వరద నీటి సమస్య ల పరిష్కారంపై అధికారులతో చర్చించారు. వరద, డ్రైనేజీ నీరు సాఫీగా బయటకు వెళ్ళేం దుకు వీలుగా నాలాలు, బాక్స్ డ్రైన్ లలో చెత్త చెదారం లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆయన, అధికారు లకు సూచించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయని ఆయా సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఈఈ లక్ష్మణ్, డిఈ లౌక్య, ఏఇ సత్యలక్ష్మి, కాలనీవాసులు గీత, భాగ్యలక్ష్మి, శోభ, విజయ, గౌరమ్మ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# పట్టుదలతో గ్రూప్-1 సాధించిన ఖమ్మం యువతి

## డీపీఓగా ఎంపికైన ఇంజినీరింగ్, న్యాయశాస్త్ర పట్టభద్రురాలు బొప్పన అనుష

## ఎల్ఎల్‌బీలో రెండు స్వర్ణ పతకాలు

**ఖమ్మం యువతి బొప్పన అనుష పట్టుదలతో చదివి గ్రూప్ 1 సర్వీసులో జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) పదవిని సాధించి రాష్ట్రానికి వన్నె తెచ్చారు. తాజాగా వెలువడిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) గ్రూప్-1 ఫలితాల్లో ఆమె ఈ అద్భుత విజయాన్ని సాధించారు.**



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ఖమ్మం యువతి బొప్పన అనుష పట్టుదలకు ప్రతిభ తోడై ఉన్నత శిఖరాలను అధిరోహించారు. ఇటీవల విడుదలైన గ్రూప్-1 ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 112వ ర్యాంకు, మల్టీ జోన్-1 పరిధిలో 62వ ర్యాంకు సాధించి డీపీఓగా ఎంపికయ్యారు. ఈ విజయం ఆమె కఠోర శ్రమకు, అంకితభావానికి నిదర్శనం. విద్యా నేపథ్యం, కృషిఅనుష విద్యాభ్యాసం ఒక పట్టుదలతో కూడిన ప్రయాణం. ఆమె తొలుత బీటెక్ (కంప్యూటర్ సైన్స్) పూర్తి చేశారు. అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ (న్యాయశాస్త్రం) అభ్యసించి, అసాధారణ ప్రతిభను ప్రదర్శించారు. అందులో ఆమె ఏకంగా రెండు స్వర్ణ పతకాలను (గోల్డ్ మెడల్స్) అందుకున్నారు. ఈ విజయాల స్ఫూర్తితోనే గ్రూప్-1 పరీక్షలకు సిద్ధమై, తొలి ప్రయత్నంలోనే ఉన్నత ర్యాంకు సాధించారు. సివిల్స్, గ్రూప్స్ పరీక్షలకు అంకితభావంతో చదివిన అనుష విజయంపై ఆమె కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు. కాగా హైదరాబాద్ కూకట్ పల్లి వెంకట రమణ కాలనీ, గోకుల్ ప్లాట్స్, అంజనాద్రి రెసిడెన్సీ లో నివాసం ఉంటున్న అనుష తల్లిదండ్రులు బొప్పన చంద్రశేఖర్ రావు, బొప్పన పద్మావతి, ఆమె భర్త ఎం. సంతోష్‌లు తమ సంతోషాన్ని పంచుకున్నారు.

## అక్టోబర్ 3 నుంచి హెచ్.ఐ.సి.సి లో జిటో కనెక్ట్ 2025 ఎగ్జిబిషన్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: జైన ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో జిటో కనెక్ట్ 2025 ఎగ్జిబిషన్ అక్టోబర్ 3 నుండి 5 వరకు హైటెక్స్, హెచ్.ఐ.సి.సి లో మూడు రోజుల పాటు నిర్వహించబడనుంది. "ది పవర్ ఆఫ్ వన్" అనే థీమ్‌తో జరగనున్న ఈ మహోత్సవం వ్యాపారవేత్తలు, ఆధ్యాత్మిక గురువులు, రాజకీయ నాయకులు, ఆర్థిక నిపుణులు, సినీ%-%క్రీడా రంగ ప్రముఖులను ఒకే వేదికపైకి తీసుకురానుంది. హైదరాబాద్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో కార్యక్రమ చైర్మన్ రోహిత్ కొఠారి, చీఫ్ సెక్రటరీ లలిత్ చోప్రా, కన్వీనర్ బి.ఎల్. భండారి, కో-కన్వీనర్ సుశీల్ సాంచెటి, డైరెక్టర్ గౌతమ్ సెహ్లోట్, ట్రెజరర్ విశాల్ ఆచాలియా తదితరులు పాల్గొని ఈవెంట్ లక్ష్యాలు, ప్రణాళికలను వివరించారు. జిటో కనెక్ట్ 2025 ప్రారంభోత్సవానికి కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ముఖ్య అతిథిగా రానున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షత వహించనున్నారు. అలాగే కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ, యోగా గురువు బాబా రాందేవ్, ఆధ్యాత్మిక గురువు కమలేష్ పటేల్, నటుడు బోమన్ ఇరానీ, క్రికెటర్ సూర్యకుమార్ యాదవ్, ఆర్థిక నిపుణుడు మోతీలాల్ ఓస్వాల్, జోహో స్థాపకుడు శ్రీధర్ వెంబు తదితరులు ఈవెంట్‌లో పాల్గొననున్నారన్నారు. ఈ మూడు రోజుల మహాసభలో 600కి పైగా స్టాల్స్, 50కుపైగా స్పీకర్లు, దాదాపు 2 లక్షల మంది సందర్శకులు పాల్గొననున్నారనీ, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బిల్డ్ మార్ట్, బిజినెస్ బే, ప్రాపర్టీ పావిలియన్, బ్రైడల్ స్టోరీ, లైఫ్‌స్టైల్ లేన్, %రూ× ఒ% స్టార్టప్ అరీనా విభాగాలు ప్రధాన ఆకర్షణలుగా నిలుస్తాయన్నారు..అంతేకాక, సాయంత్రం జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో సంగీత మహర్షి శంకర్ మహదేవన్, ప్రముఖ సంగీత దర్శకుడు ప్రీతమ్, గేయరచయిత మనోజ్ ముంతాషిర్, కవి కుమార్ విశ్వాస్ ప్రత్యేక ప్రదర్శనలు ఇవ్వనున్నారు.

# శ్రీ రామాంజనేయ యుద్ధం ..

## పద్య నాటక ప్రదర్శన. .!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : భారత్ వికాస్ లో తెలంగాణ సినిమా.టీవి. నాటక రంగ అభివృద్ధి సంస్థ సౌజన్యం తో..శ్రీ శారదా కళానికేతన్ హైదరాబాద్ వారి నిర్వహణ లొ దసరా ఉత్సవాలలో భాగంగా. శ్రీ రామాంజనేయ యుద్ధం పద్య నాటకం ప్రదర్శించడం జరిగినది. ఈ నాటకలో ప్రముఖ రంగస్థల నటులు. పాల్గొన్నారు. శ్రీ రామునిగా. ప్రముఖ రంగస్థల నటులు నంది అవార్డు గ్రహీత టి. బాబురాజు. ఆంజనేయునిగా పునాటి కోటేశ్వరరావు . ఏ. వెంకటేష్. రఘు. కే. సత్యనారాయణ.జి. సుదర్శన్.మణిపాల్ రెడ్డి. సర్వేశ్వర్ రావు.శ్రీనివాస్ మొదలగు పాల్గొన్నారు.మేకప్ బి. పరమేశ్వర్. సంగీతం. దర్శకత్వం. డా. శ్రీ టి. రాజబాబు నిర్వహించారు..నాటక.టీవి.సినిమా ఆర్టిస్ట్ ఏ. వెంకటేష్ ని. పునాటి కోటేశ్వరరావు ని సంస్థ ఘనంగాసత్కరించడం జరిగినది.

# పారాయణం!!



నవరాత్రుల సందర్భంగా సామూహిక లలితా సహస్ర నామాల పారాయణం జరిగింది ఈ కార్యక్రమానికి డాక్టర్ లక్కరాజు నిర్మల ముఖ్య అతిథిగా పాల్గొని విశ్వ నియమాలు విశ్వ రహస్యాలని వివరించారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

**: ముషీరాబాద్ా మేజర్ న్యూస్**

# ఒత్తిడితో కూడిన జీవనశైలితో యువతలో పెరుగుతున్న గుండె జబ్బులు : డా. శ్రీధర్ కస్తూరి

## వరల్డ్ హార్ట్ డే సందర్భంగా కిమ్స్ సన్షైన్ హాస్పిటల్లో అవగాహన కార్యక్రమం





హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : తల్లి కడుపులో పిండం తయారైన మూడు వారాల నుంచి 70 ఏళ్లు వచ్చే వరకు గుండె 2.5 బిలియన్ల సార్లు కొట్టుకుంటుందని కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ హెడ్ ఆఫ్ కార్డియాలజీ, కార్డియోథొరాసిక్ సర్జన్, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ శ్రీధర్ కస్తూరి తెలిపారు. వరల్డ్ హార్ట్ డేను పురస్కరించుకొని శుక్రవారం కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ బేగంపేటలో గుండె సంబంధ వ్యాధులు, ఆధునిక శస్త్రచికిత్సలు అనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కిమ్స్ సన్షైన్ హాస్పిటల్ హార్ట్ ఇనిస్టిట్యూట్ డాక్టర్ల సమక్షంలో కేక్ కట్ చేసి వరల్డ్ హార్ట్ డే ఈ సంవత్సరం థీం డోంట్ మిస్ ఎ బీట్ అనే అంశంపై ప్రసంగించారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 1.7 కోట్లకు పైగా మరణాలు గుండె సంబధ సమస్యలతో సంభవిస్తున్నాయని, వీటిలో 80 శాతం ప్రాథమిక నిర్ధారణ, సకాలంలో వైద్యసేవలు, జీవణశైలి మార్పుతో అదుపు చేయవచ్చని డాక్టర్ శ్రీధర్ కస్తూరి తెలిపారు. తల్లి కడుపులో పిండం తయారైన మూడు వారాల నుంచి 70 ఏళ్లు వచ్చే వరకు గుండె 2.5 బిలియన్ల సార్లు కొట్టుకుంటుందన్నారు. డయాబెటీస్, స్మోకింగ్, రోజు రోజుకు పెరుగుతున్న మైక్రో ప్లాస్టిక్, ట్రాఫిక్ పొల్యూషన్ వంటి వాటికి ఎక్కువగా ఎక్స్పోజ్ కావడం గుండె సమస్యలకు కారణమవుతోందని, ఒత్తిడితో కూడిన జీవనశైలిలో గుండె వ్యాధులు కేవలం వృద్ధులకు మాత్రమే కాకుండా యువతలో కూడా తీవ్ర ప్రభావం చూపు తున్నాయని తెలిపారు. శారీరక శ్రమ, అసమతుల్య ఆహారం, మానసిక ఒత్తిడి యువతలో గుండె సమస్యలకు కారణమవుతున్నాయి. చిన్న చిన్న స్కానింగ్లు, పరీక్షలతో ముందుగానే ప్రమాద సూచికలను గుర్తించవచ్చని తెలిపారు. కూరగాయలు ఎక్కువగా తీసుకోవడం, ఉప్పు, చక్కెర తక్కువ తీసుకుంటూ, కొవ్వును తగ్గించుకోవడం, ప్రతి రోజు వ్యాయామం, స్మోకింగ్, మద్యపానాన్ని పరిమితం చేయడం, యోగా, ధ్యానం చేయడం వల్ల గుండెపై ఒత్తిడిని తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ శైలేందర్ సింగ్, డాక్టర్ విజయకుమార్ రెడ్డి, కార్డియో థొరిసిక్ సర్జన్లు డాక్టర్ పి.ఎన్.రావు, డాక్టర్ సందీప్, డాక్టర్ శ్రీధర్ శాస్త్రి, కార్డియాజిస్టులు డాక్టర్ రాజారాం, డాక్టర్ ప్రణయ్, డాక్టర్ పార్థసారధి, డాక్టర్ సురేందర్, డాక్టర్ కావ్య, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ హిమాన్షు, డాక్టర్ అపరంజి, డాక్టర్ అవినిష్, డాక్టర్ కిషన్లు, డాక్టర్ వంశీ ఎలక్ట్రోఫిజియాలజిస్ట్, కార్డియాక్ అనిస్త్రేటిస్ట్ డాక్టర్ సుబ్రమణ్యం, డాక్టర్ రుద్ర, డాక్టర్ మంగళ, డాక్టర్ కృష్ణ కిరణ్, ఏవిపి చందర్ తదితరులు పాల్గొన్నారు.

# ధీరత్వానికి.. పోరాట పటిమకు ప్రతీక చాకలి ఐలమ్మ : అజయ్ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ధీరత్వానికి, తెలంగాణ నేల పోరాట పటిమకు ఐలమ్మ ప్రతీక తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ ముసలి అజయ్ కుమార్ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కూకట్ పల్లిలో ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు చేసి నిరంకుశ పాలనపై దండెత్తిన చాకలి ఐలమ్మ పోరాటం, త్యాగం చిరస్మరణీయమన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బహుజన చైతన్యానికి ప్రతీకగా నిలిచిన చిట్యాల (చాకలి) ఐలమ్మ పోరాటం మరువలేనిదని గుర్తు చేశారు.

# భారీ వర్షానికి ఒరిగిన చెట్టు ..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు హిమాయత్ నగర్ లో ప్రమాదకరస్థాయిలో భారీ చెట్టు ఒరిగింది. శుక్రవారం స్థానికుల నుంచి సమాచారం అందిన వెంటనే కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆయిల్ సీడ్స్ కాలనీకి అధికారులతో చేరుకొని పరిశీలించారు. ఎలక్ట్రిసిటీ అధికారులను పిలిపించి పవర్ ఆపించారు. హార్టికల్చర్ డిపార్ట్మెంట్ ఉద్యోగులతో చెట్టును కట్ చేసి అక్కడ నుంచి తొలగించారు. తమ ఫిర్యాదు మేరకు స్పందించి పరిస్థితిని వెంటనే చక్క దిద్దిన కార్పొరేటర్ కు బస్తీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు అనూప్ చోటు, ఉజ్వల్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొబెల్స్ గార్డెన్ పాఠశాలలో బతుకమ్మ పండుగ సందడి

## ప్రకృతిని పూజించే పూలపండుగ బతుకమ్మ





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సంస్కృతి సంప్రదాయాలకు పెద్ద పీట వేసే మల్కాజిగిరి రైల్వే క్వార్టర్స్ ప్రశాంత్ నగర్ కాలనీలో ప్రొబె ల్స్ గార్డెన్ ఉన్నత పాఠశాలలో గురువారం సాయంత్రం బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. రంగురంగుల పూలు పేర్చి బతుకమ్మను అలంకరించారు. సంప్ర దాయ బతుకమ్మ పాటలతో పాఠశాల విద్యా ర్థులు, సిబ్బంది కలిసి బతుకమ్మ సంబురా లను ఘనంగా జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెం ట్ ఇందుమతి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అంటే పూలపండుగ అని దీని విశిష్టతను విద్యార్థినులకు వివరించారు. ప్రతి ఇంటిలో పూలతో నింపిన బతుకమ్మలు పండుగ సందడిని మరింతగా పెంచుతున్నా యని, ప్రకృతిని, సంస్కృతిని, కుటుంబాన్ని ఈ పండుగ మరింతగా దగ్గర చేస్తుందన్నా రు. విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదా యాలను తెలియజేసేందుకు ప్రతి యేటా తమ పాఠశాలలో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తుంటామని చెప్పారు. పాఠ శాల ప్రిన్సిపాల్ వికాసత, అడ్మినిస్ట్రేటివ్ ఇన్

చార్జ్ వినూతన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ మన తెలంగాణ సంస్కృతికి ప్రతీ కగా నిలుస్తుందన్నారు. తెలంగాణ ఆడబిడ్డ ల గౌరవానికి, కుటుంబ బంధాల బలానికి సంకేతమని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేసిన ఐదు అడుగుల బతుకమ్మ ఆహుతులను అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ ధీరవనిత చాకలి ఐలమ్మ

## కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. శుక్ర వారం తెలంగాణ వీరనారి చిట్యాల ఐలమ్మ 130 జయంతిని పురస్కరించుకొని సఫిల్ గూడ చౌరస్తాలో తెలంగాణ రజక సంఘం యువజన అధ్యక్షుడు జై శ్రీ రాం కిరణ్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన ఐలమ్మ జయంతి కార్యక్రమానికి హజరైన కార్పొరేటర్, ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ నిప్పు కణిక చాకలి ఐలమ్మ అని ఆమె తెగు వను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, తెలంగాణ యువజన సంఘం సభ్యులు పాల్గొని ఘనంగా నివాళు లర్పించారు.

# శ్రీనివాసపురం వెల్ఫేర్ అసోసియేషన్ కళా ప్రాంగణంలో ఆక ట్టుకున్న శ్రీ కృష్ణ రాయభారం పౌరాణిక పద్య నాటక ప్రదర్శన

## కళాకారులు, పెద్దలకు గౌరవ సత్కారం





వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవిజయదుర్గా మహిళా మండలి వెల్ఫేర్ అసోసియేషన్, శ్రీనివాసపురం వెల్ఫేర్ అసోసియేషన్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శ్రీ దేవీ నవరాత్రుల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ సహాయ సహకారాలతో బిఆన్ ఆర్ (బాబు) ఆర్ట్స్ వారు శ్రీనివాసపురం వెల్ఫేర్ అసోసియేషన్ కళా వేదికపై శ్రీ కృష్ణ రాయభారం పౌరాణిక పద్య నాటక ప్రదర్శన నిర్వహించారు. స్వర్గీయ తిరుపతి వెంకట కవులు రచించిన పద్య నాటకానికి ప్రముఖ రంగస్థల నటుడు వి. సూర్యప్రకాష్ కూర్పు, దర్శకత్వం వహించగా, చిట్టి బాలనాగేశ్వర్రావు నిర్వహణలో, సహకారం సిహెచ్విఆర్కె మూర్తి అందించారు. హార్మోనియం ఎన్ భాస్కర్రావు, మేకప్ బి. పరమేష్లు అందిచంగా వడివేలుగా సురేష్, శ్రీ కృష్ణుడుగా ఏటూరి హరినాద్, దుర్యోదనుడుగా చిట్టి బాల నాగేశ్వర్రావు, అర్జునుడుగా మట్టపర్తి నమఃశివాయ, భీముడుగా వి. సూర్యప్రకాష్, శకులుడుగా విబిజి తిలక్, సహదేవుడుగా సిహెచ్విఆర్కె మూర్తిలు నటించి ప్రేక్షకులను మెప్పించారు. ప్రముఖ ప్రవచన కర్త సుగ్గున శ్రీ రాములు, సాధూశ్యాంప్రసాద్, రాజనాల, సత్య, మహకాళి రామకృష్ణ, వేదనబొట్ల వెంకటశాస్త్రి, పి. రాము, కాలనీ ప్రముఖులు, మహిళలు హాజరైన కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాది సీనియర్ రంగస్థల నటులువి. సూర్యప్రకాష్ వ్యాఖ్యతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కళాకారులు, పెద్దలను శాలువాలతో సత్కరించారు.

## కార్పొరేటర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు





మల్కాజిగిరి,మేజర్ న్యూస్: వినాయక్ నగర్ 137 డివిజన్ పరిధిలోని లాల్ వాణినగర్ బండ చెరువు దగ్గర గురువారం రాత్రి స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మీ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర బీజేపీ మహిళ మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి,జనరల్ సెక్రటరీ సుధాపటేల్, బీజేపీ జాతీయ కౌన్సిల్ మెంబర్ గీతామూర్తి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ కార్యక్రమానికి మౌలాలి, నేరేడ్ మెట్ డివిజన్ ల కార్పొరేట ర్లు గున్నాల సునీత శేఖర్ యాదవ్, కొత్తపల్లి మీనా ఉపేం దర్ రెడ్డి, జిల్లా మహిళ మోర్చా జనరల్ సెక్రటరీ సుదర్శణి, అడ్వకేట్ ప్రసన్న కుమారి తో పాటు సమీప కాలనీల మహి ళలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా ముస్తాబు చేసి, ఒక చోట చేర్చి వాటి చుట్టూ తిరుగుతూ 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యా లో' అంటూ పాటలు పాడారు. ఈ సందర్భం గా రాష్ట్ర బీజేపీ మహిళ మోర్చా అధ్యక్షు రాలు శిల్పారెడ్డి మాట్లాడుతూ, మొట్ట మొద టిగా ఈ కార్యక్రమానికి హాజరైన మహిళలు అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. బతుకమ్మ పండుగ అంటే తెలంగాణ లోని ఆడబిడ్డలు అందరికీ ఎంతో ఇష్టమైన పండుగ అన్నారు. ఇరుగు పొరుగు అమ్మలక్కలు, స్నేహితురా ళ్ళను కలుసుకుని ఆప్యాయంగా పలకరించుకొని,ఆటపాటలతో సంబరంగా జరుపుకొనే ఏకైక పండుగ బతు కమ్మ అన్నారు.బతుకమ్మ పండుగ బతుకు నిచ్చే అమ్మవారి పండుగ తీరొక్క పువ్వుల తో గౌరమ్మను పూజించుకుంటూ ఆటపాట లతో కొలిచే గొప్ప పండుగ అన్నారు. భారీ వర్షాలు కురుస్తున్నా ఇంత పెద్ద ఎత్తున మహిళలు తరలి వచ్చి బతుకమ్మ పండుగ ను ఘనంగా జరుపుకోవడం ఎంతో సంతో షంగా ఉందన్నారు. అనంతరం బతుకమ్మ లను బండచెరువులో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో జ్యోతిర్మయి, సుమలత, తిరుమల, అంజలిదేవి, ప్రసన్న, సుశీల, విజయలక్ష్మి, అనసూయ, పావనీతో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబురాలు

## – ఆడపడుచులకు చీరలను పంపిణీ చేసిన కంజర్ల విజయలక్ష్మి





రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. ప్రజల్లో ఉంటు ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రేస్ పార్టీ ఆ నాటి నుండి పోరాటాలు చేస్తుందని ఆ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం నాయకురాలు కంజర్ల విజయలక్ష్మి వెల్లడించారు. బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగ విజయలక్ష్మి ఆద్వర్యంలో ఎస్పీఆర్‌హిల్స్ ప్లేగ్రౌండ్‌లో గురువారం రాత్రి నిర్వహించిన వేడుకల్లో సనత్‌నగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి కోట నీలిమ ముఖ్యఅతిధిలుగా హాజరై వందల సంఖ్యలో మహిళలతో కలిసి బతుకమ్మ రూపంలో ఉన్న అమ్మవారికి పూజలు చేసిన అనంతరం శుభాకాంక్షలు తెలియజేస్తు ఆడపడుచులకు చీరలను పంపిణి చేశారు. ఈ సందర్భంగ విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తు నేడు దేశవిదేశాలలో ప్రత్యేక గుర్తింపును పొందుతున్నారు. త్యాగాలకు మారుపేరుగా నిలుస్తు ఎల్లప్పుడు ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతున్న సోనియా గాంధీ కుటుంబం నేతృత్వంలో కొనసాగుతున్న కాంగ్రేస్ పార్టీకి మనమంతా అండగా నిలువాల్సిన అవసరముందని మహిళలకు సూచించారు. పాదయాత్ర ద్వార రాష్ట్ర ప్రజల కష్టాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలన్న తలంపుతోనే ఆరు గ్యారెంటీల పథకాల అమలుకు కృషి చేస్తున్నారు. ప్రజా పాలనకు పెద్దపీట వేస్తున్న కాంగ్రేస్ ప్రభుత్వానికి బలం చేకూరాలంటే రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో హస్తం గుర్తు విజయం అనివార్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నవరాత్రులను అపవిత్రం చేస్తున్న మాఫియాపై చర్యలు తీసుకోవాలి

సోమాజిగూడ/మేజర్ న్యూస్: దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో కూడుకున్నవని, అయితే కొన్ని దుష్టశక్తులు నవరాత్రులను అపవిత్రం చేస్తున్నాయని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాల స్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. నియమనిష్టలతో, భక్తిశ్రద్ధలతో పాటలు పాడుతూ.. నృత్యాలు చేస్తూ.. అమ్మవారిని ఆరాధించే సంస్కృతి నుంచి, ఈవెంట్ కల్చర్ ప్రోగ్రామ్స్ పేరుతో దుర్గా పూజలను అపహాస్యం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి మాఫియా పై చర్యలు తీసుకోవాలని బాలస్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుర్గామాత నవరాత్రులను కార్పోరేట్ పద్ధతిలో న్యూ ఇయర్ ఈవెంట్ మాదిరి కార్యక్రమాలు నిర్వహించడం హిందూ సంస్కృతికి బద్ద విరుద్ధమని పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. హిందువులందరూ వాస్తవాలను గ్రహించి, భక్తిశ్రద్ధలతో జరిగే కార్యక్రమాలలో మాత్రమే పాల్గొనాలని సూచించారు. అన్య మతస్తులు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టేందుకు విశ్వహిందూ పరిషత్ సిద్ధంగా ఉందని హెచ్చరించారు. నిర్వాహకులు అందరూ హిందువులై ఉండాలని, ప్రతి ఈవెంట్లో దుర్గామాత పూజలు నియమ నిష్ఠలతో నిర్వహించాలన్నారు. నవరాత్రులను అవహేళన చేసే విధంగా అమాయక హిందువులను ప్రలోభాలకు గురిచేస్తూ..డబ్బు సంపాదించుకునే ఈవెంట్ మేనేజర్ల వ్యవహారం బయటపెట్టాలని పోలీసులను డిమాండ్ చేశారు. ప్రతి ఈవెంట్ కు పోలీసులు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, లేదంటే



అసభ్యకరమైన ఈవెంట్లను అడ్డుకొని తీరుతామని బాలస్వామి హెచ్చరించారు. ఈవెంట్ నిర్వాహకుల వివరాలు పోలీసులు తప్పనిసరిగా వెరిఫై చేయాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతకమ్మ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రజల సంస్కృతికి ప్రతీక బతుకమ్మ అని హైదరాబాద్ జిల్లా ఎడ్యుకేషన్ ఆఫీసర్ రోహిణి అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యోగులందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో టీఎన్జీవోస్ సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా బతకమ్మను ఆడారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షుడు ఎం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముజీబ్ హుస్సేన్, ట్రెజరర్ సత్యనారాయణ గౌడ్, హైదరాబాద్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కె ఆర్ రాజ్ కుమార్ లు హాజరై మహిళల్లో ఉత్సాహాన్ని నింపారు. మహిళా ఉద్యోగులంతా పాటలు పాడుతూ బతుకమ్మను కీర్తించారు. కార్యాలయంలోనీ దుర్గామాతకు అందరూ పూజలు నిర్వహించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండి ఉద్యోగులు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అతిథులు కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో నేతలు, మహిళా ఉద్యోగులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వండర్లాలో దాండియా నైట్స్ బతుకమ్మ ఉత్సవాలు




హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : అక్టోబర్ 5 వరకు దసరా ఉత్స వాల సీజన్ ను వండర్లా హాలిడేస్ లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ధీరన్ చౌదరి ప్రకటి ంచారు. శు క్రవారం ఆ యన మాట్లా డుతూ కు టుంబాలు, స్నేహి తులను ఒకచోట చేర్చ డానికి ప్రత్యేకంగా సాంస్కృతిక ఆకర్షణలు ఉత్సవ విందులు, వినోదంతో రగా పొందించినట్లు తెలిపారు. ఈ ఉత్సవాల్లో బతుకమ్మ ఊరేగింపులు, దాండియా నైట్స్, లైవ్ షోస్, ఫన్ గేమ్స్ ఆస్వాదించవచ్చని అన్నారు. ఈ సీజన్లో సెప్టెంబర్ 27, 28న నిర్వహించే దాండియా ఈవెంట్, నైట్ పార్క్ ప్రధాన ఆకర్షణ అన్నారు. ఈ దసరాకు వండర్లా హైదరాబాదులో తెలంగాణ సంప్రదాయ పండుగైన బతుకమ్మను దాండియా ఆటలతో పాటు తమ ప్రపంచ స్థాయి ఆకర్షణలను మిళితం చేసే అనుభవాన్ని అందించబోతున్నామని తెలిపారు. పార్క్ కౌంటర్ల నుండి నేరుగా టికెట్లను కొనుగోలు చేయవచ్చని, లేదా హైదరాబాద్ పార్క్ ను 08414676333 లేదా 9100063636 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు. అక్టోబర్ 5 వరకు టికెట్లపై రూ.500 వరకు తగ్గింపు ప్రకటించారు.

## మైత్రీ 2025 ది ప్రీమియా అకాడమీ అక్టోబర్ 17న ఘన సాంస్కృతిక ఉత్సవం




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ది ప్రీమియా అకాడమీ మైత్రీ 2025 పేరుతో కళా, సాహిత్య, సంగీత, నాటక, నృత్యాల మహోత్సవాన్ని అక్టోబర్ 17, 2025న ఉదయం 8:30 గంటలకు అకాడమీ క్యాంపస్‌లో ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. ప్రాథమిక స్థాయి నుండి 12వ తరగతి వరకు విద్యార్థులు ఇందులో పాల్గొని, తమకు కేటాయించిన దేశాల సాంస్కృతిక వైభవాన్ని వివిధ పోటీల ద్వారా ప్రదర్శించనున్నారు. చిత్రలేఖనం, సాహిత్య సృజన, సంగీతం, నృత్యం, నాటక ప్రదర్శనలు వంటి విభిన్న కార్యక్రమాలు ఈ వేడుకలో ఆకర్షణగా నిలుస్తాయి. ఈ సందర్భంగా అకాడమీ స్థాపకులు,మేనేజింగ్ డైరెక్టర్ సిందూరి రెడ్డి మాట్లాడుతూ, "మైత్రీ విద్యార్థుల్లో సృజనాత్మకతతో పాటు సాంస్కృతిక అవగాహనను పెంపొందించే వేదిక. ఏకత్వం, వైవిధ్యం, ప్రపంచ పౌరతకు ఇది పునాది వేస్తుంది" అన్నారు. అకాడమీ ప్రధానోపాధ్యాయురాలు త్రుప్తి రావు మాట్లాడుతూ, "విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి, ప్రపంచ దృక్కోణం పొందడానికి మైత్రీ 2025 ఒక విశిష్టమైన వేదిక" అని పేర్కొన్నారు.

# గురుకులాల డైట్ బిల్లులు విడుదల చేయాలి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఆరు నెలల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల హాస్టల్స్ డైట్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని గురుకుల కాంట్రాక్టర్స్ జేఏసీ నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జేఏసీ ఫౌండర్ నల్ల రాధాకృష్ణ, కన్వీనర్ కనుకుంట్ల విజయ్ కుమార్ లు శుక్రవారం మాట్లాడారు. దాదాపు రూ. 1000 కోట్ల బిల్లులు రావాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1053 హాస్టల్స్ ఉన్నాయని అన్నారు. గతంలో రెండు లేదా మూడు నెలలకు ఒకసారి బిల్లులు వచ్చేవని, ప్రస్తుతం ఆరు నెలలు గడిచిన రాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన చెందారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక కన్నీరు పెడుతున్నామని అన్నారు. దసరా అనంతరం హాస్టల్స్ కు నిత్యవసర సరుకులు, కూరగాయలు, గుడ్లు అందించలేమని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంలో కల్పించుకొని తమ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరారు. లేకుంటే దసరా తర్వాత కలెక్టరేట్లు, సంబంధిత శాఖ మంత్రి, గురుకుల కార్యాలయాల భవనం ముందు తమ నిరసనలను వ్యక్తం చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గురుకులాల పరిరక్షణ సమితి అధ్యక్షులు మల్కారి అశోక్, పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ, కో కన్వీనర్ ఎస్ జ్యోతి, ఎండి పాషా, మధుసూదన్ రెడ్డి, తోటకూరి శ్రీనివాస్ , సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌తోనే స్థానిక సంస్థల ఎన్నికలు

**-రవాణా, బీసీల సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ - హాజరైన, ఎమ్మెల్యే వీరపల్లి శంకర్, - ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ , ఎంఎల్సీ సారయ్య**




రవీంద్రభారతి , మేజర్ న్యూస్ 26 : స్థానిక సంస్థలు ఎన్నికలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తోనే జరుగుతాయని, త్వరలో ప్రభుత్వం ఆదేశాలు రానున్నాయని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. దీనిపై న్యాయస్థానాలు కి వెళ్ళి బడుగు బలహీల వర్గాల ప్రజలు రాజకీయ అభివృద్ధికి అడ్డు పడొద్దు అని ఆయన కోరారు. శుక్రవారం రవీంద్రభారతి ప్రధాన వేదిక పై బీసీ సంక్షేమ శాఖ నిర్వాహణలో కే వెంకటేష్ అధ్యక్షతన వీరనారి చిట్యాల ఐలమ్మ 130వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రజకుల ముద్దు బిడ్డ చాకలి ఐలమ్మ సంపుటిని ఇనగుర్తి మధు రాసిన పాటను ఆవిష్కరించి మాట్లాడారు. భూమి కోసం నిరంకుశ పాలన నుంచి విముక్తి కోసం పోరాడిన ధీర వనిత ఐలమ్మ ను 130 ఏళ్ళ తర్వాత కూడా ఆమె జయంతి జరుపుకోవటం నేడు ఆ స్ఫూర్తి అందుకునేందుకు అని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కుల వృత్తులను మార్చుకోవాలని, చెబుతూ యువత చదువును నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు 119 నియోజక వర్గంలో ఎలెక్ట్రిక్ డ్రై క్లీనింగ్ కేంద్రాలు ఏర్పాటు కి ప్రణాళిక రూపకల్పన చేసామన్నారు. బీసీ రిజర్వేషన్ అమలు ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. బీసీ సంక్షేమనికి నిధులు వస్తాయని ఉపాధి కల్పన జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు వి. హనుమంత రావు రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఎంఎల్సీ సారయ్య, ఎమ్మెల్యే శంకర్ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ , బీసీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ట్యాంక్ బండ్ వద్ద ఘనంగా బతుకమ్మ కార్నివాల్

**హెచ్ఎండిఏ ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ మీద శనివారం సాయంత్రం 5 గంటలకు బతుకమ్మ కార్నివాల్**

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025 సెప్టెంబర్ 21 నుండి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ పండుగను వైభవంగా జరుపుకుంటోంది. ఈ ఉత్సవాలలో భాగంగా, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (%ఎవీణూ%) సెప్టెంబర్ 27, 2025న సాయంత్రం 5 గంటల నుండి ట్యాంక్ బండ్ వద్ద బతుకమ్మ కార్నివాల్‌ను నిర్వహిస్తోంది. బతుకమ్మ కార్నివాల్ ఉద్దేశ్యం తెలంగాణ సంప్రదాయాలను ఘనంగా జరుపుకోవడంతో పాటు పండుగ యొక్క పర్యాటక అవకాశాలను విస్తరించడం, నివాసితులు మరియు సందర్శకులను ఈ సాంస్కృతిక ఉత్సవంలో భాగస్వాములను చేయడం.ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే వివిధ ఆకర్షణలు మరియు కార్యక్రమాలను ప్రదర్శించనున్నారు. వాటిలో ముఖ్యమైనవి:ప్రామాణిక తెలంగాణ వంటకాలుబంగిల్ తయారీ, మెహందీ ఆర్ట్, బతుకమ్మ తయారీ వంటి సంప్రదాయ కార్యకలాపాల స్టాళ్లు, స్థానికంగా తయారైన ఉత్పత్తులు

జానపద సంగీతం, సంప్రదాయ నృత్యాలతో సాంస్కృతిక కార్యక్రమాలు – తెలంగాణ కళాసంపదను ప్రతిబింబించేలా బతుకమ్మ ర్యాలీ

ఉచిత మొక్కల పంపిణీహెచ్ఎండిఏ తరపున తెలంగాణ సంస్కృతి మరియు వారసత్వాన్ని ప్రతిబింబించే ఈ వైభవోత్సవంలో భాగమవ్వడానికి, సెప్టెంబర్ 27న సాయంత్రం 5 గంటల నుండి ట్యాంక్ బండ్ వద్ద జరగనున్న బతుకమ్మ కార్నివాల్‌కు పౌరులు మరియు పర్యాటకులను హర్షపూర్వకంగా ప్రభుత్వం తరపున హెచ్ఎండిఏ ఆహ్వానిస్తోంది.




## మధురానగర్‌లో ఘనంగా బతుకమ్మ సంబురాలు – ఉత్సాహంగా పాల్గొన్న కాలనీ మహిళలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీలో బతుకమ్మ సంబురాలు శుక్రవారం రాత్రి అత్యంత ఘనంగా జరిగాయి. కాలనీ సంక్షేమ సమితి మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలను మధురానగర్ సంక్షేమ సమితి అధ్యక్షులు ఎం.ప్రతాప్‌రెడ్డి దంపతులు గౌరమ్మను పూజించి ప్రారంభించారు. కాగా, కాలనీలోని మహిళలు, బాలికలు రంగురంగుల పూలతో పేర్చిన అందమైన బతుకమ్మలను తీసుకొచ్చి ఈ వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో, బంగారు బతుకమ్మ ఉయ్యాలో'





...అంటూ అత్యంత ఉత్సాహంగా ఆడిపాడి ఆనందంగా గడిపారు. అనంతరం బతుకమ్మలను దగ్గరలోని కృష్ణకాంత్ పార్కులోని కొలనులో గంగమ్మ ఒడికి చేర్చారు. వేడుకల్లో సంక్షేమ సమితి ప్రధాన కార్యదర్శి, ఇతర కార్యవర్గ సభ్యులు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ వారి బ్రహ్మోత్సవాలలో శ్రీ పద్మావతి అమ్మ వారికి విశేష కుంకుమార్చన





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం సచివాలయనగర్ కాలనీలోని శ్రీ శ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న శ్రీ వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీ పద్మావతీ అమ్మ వారికి విశేష కుం కుమార్చన కార్యక్రమం జరిగింది. సాయంత్రం ముత్యపు పందిరిపై స్వామి వారి తిరువీధి ఉత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య, కార్యదర్శి సత్యనారాయణ, ట్రెజరర్ శ్రీధర్, జాయింట్ ట్రెజరర్ రామలక్ష్మి, ఆలయ కమిటి సభ్యులు, భక్తులు, కాలనీల వాసులు పాల్గొన్నారు.

## 28 నుండి జనప్రియ హోమ్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం 25 వ వార్షిక బ్రహ్మోత్సవాలు



వనస్థలిపురం, మేజర్‌న్యూస్ః వనస్థలిపురం డివిజన్ పరిదిలోని జనప్రియ హోమ్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ 25వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 28వ తేదీ నుండి అక్టోబర్ 3వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నామని ఆలయ ఫౌండర్ చైర్మన్ పి.వి.నరసింహారావు తెలిపారు. ఉత్సవాలలో బాగంగా 28వ తేదీ ఆదివారం అంకురార్పణ, సోమవారం ద్వజారోహణం, మంగళవారం ఉదయం తిరు కళ్యాణోత్సవం, బుధవారం 108 కలశములతో అభిషేకం, గురువారం విజయదశిమి, శుక్రవారం నిత్యహోమం, పూర్ణాహుతి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# నవరాత్రి పూజలో పాల్గొన్న కార్పొరేటర్





హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసురాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని దుర్గా నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన దుర్గామాత ను స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. కార్య క్రమంలో కృష్ణ గుప్తా, రేణుక, విజయలక్ష్మి, స్రవంతి, బిజెపి నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# హెచ్ఎండిఏలో ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు

## తెలంగాణ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హెచ్ఎండిఏ తెలంగాణ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అమీర్పేట హెచ్ఎండిఏ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం రోజు బతుకమ్మ పండుగ ఘనంగా జరిగింది. ఈ బతుకమ్మ పండుగ తెలంగాణలో పెద్ద పండుగలలో ఇది కూడా ఒక పెద్ద పండుగ, తెలంగాణ మహిళలకు ఈ పండుగకు పల్లెటూర్లలో నెల రోజుల ముందు నుంచి రకరకాల పువ్వులను సేకరించి వాటికి రంగులద్ది ఎండబెట్టుకొని పండుగ నాటికి పెద్ద పెద్ద బతుకమ్మలు పేర్చి అందులో గౌరమ్మని నిలిపి కొత్త బట్టలు ధరించి సాయంకాలానికి అందరూ ఊరు మధ్యలో అలికి ఇంటింటికో బతకమని తీసుకొచ్చి అక్కడ పెట్టి పూజలు చేసి మహిళలు రంగురంగుల పట్టు చీరలు ధరించి బతుకమ్మ చుట్టూ చేరి ఆటపాటలతో బతుకమ్మ వేడుకల్ని నిర్వహిస్తారు. ఇది మన సాంప్రదాయం ఈ పండుగ తెలంగాణ ఆవిర్భావం తర్వాత ప్రభుత్వమే ఈ వేడుకల్ని ప్రోత్సహిస్తూ నిర్వహిస్తుంది. అదేవిధంగా హెచ్ఎండిఏలో మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ పండుగ ఆటపాటలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుక చూడడానికి హెచ్ఎండిఎస్ సిబ్బంది మరియు హెచ్ఎండిఏకు తమ తమ పనుల కోసం వచ్చిన కస్టమర్లు బతుకమ్మ పండుగ వేడుకను తిలకించారు. ఈ కార్యక్రమంలో సిఈ పరంజ్యోతి, ఈఈ ,రజిత, ప్లానింగ్ నుంచి పద్మారాణి ,గోపిక రమ్య, కౌసల్య, రాధాబాయి, స్వరూప ,అన్ని విభాగాల మహిళ ఉద్యోగులు ఉద్యోగులు పెద్ద పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మన బతుకమ్మ 2025 పూర్తి వీడియో సాంగ్ విడుదల




అమీర్ పేట,మేజర్ న్యూస్: తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సమర్పణలో రూపొందిన మన బతుకమ్మ 2025 పూర్తి వీడియో సాంగ్ అధికారికంగా విడుదలైంది.తెలంగాణ ప్రభుత్వ మద్దతుతో రూపొందిన ఈ దృశ్య గీతం,తెలంగాణలో అత్యంత ప్రీతిపాత్రమైన పుష్పోత్సవమైన బతుకమ్మ ఉత్సవ వైభవాన్ని,ఆత్మను అద్భుతంగా ప్రతిబింబిస్తుంది.ప్రపంచంలోనే అత్యంత ప్రత్యేకమైన పుష్పోత్సవాలలో ఒకటైన బతుకమ్మ మహోత్సవాన్ని ఈ వీడియో చక్కగా ఆవిష్కరించింది.తెరపై పండుగ పుష్పాల ప్రేరణతో సాగే లయబద్ధమైన స్వరాలు,సమూహంగా ఉత్సాహంగా సంబరాలు జరుపుకుంటున్న మహిళల దృశ్యాలతో ఈ గీతం బతుకమ్మ ఆత్మను ప్రతిబింబిస్తుంది.ప్రేక్షకులు దీనిని ఇప్పటికే "తెలంగాణ సంస్కృతికి అద్భుత ప్రదర్శన" అని అంటున్నారు."ఈ గీతం ప్రతి ఇంట్లో ప్రతిధ్వనించే పాట"అంటూ ప్రశంసిస్తున్నారు.గీతం వెనుక ఉన్న ప్రతిభ సాహిత్యం గోరటి వెంకన్న,సంగీతం సురేశ్ బొబ్బిలి,గానం అదితి భావరాజు,మంగ్లీ,గోరటి వెంకన్న,నృత్య రూపకల్పన ఈశ్వర్ పెంటి (ప్రేమలో ఫేమ్),దర్శకత్వం బద్రప్ప గాజులా, ఛాయా గ్రహణం,శ్యామ్ దుపాటి,సెకండ్ కెమెరా ఉదయ్ గుర్రాలా, ప్రెజెంటర్,ప్రొడ్యూసర్ బూసం జగన్ మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# గుండెపోటుతో.... సీనియర్ జర్నలిస్ట్ మండే సురేష్ కన్నుమూత

- మూగబోయిన గళం...నేరేడ్ మెట్ లో విషాద ఛాయలు
- మండే సురేష్ మృతి పట్ల మైనంపల్లి సంతాపం
- సురేష్ మరణం బాధాకరం: కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి
- జోహార్లు అర్పించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ ) నాయకులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ :మల్కాజిగిరికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మండే సురేష్ గురువారం రాత్రి గుండెపోటుతో కన్ను మూశారు. గత కొంత కాలంగా ఆయన అనారోగ్య సమస్యల తో బాధ పడుతున్నారు. మల్కాజిగిరిలో గత రెండు దశా బ్దాలకు పైగా వివిధ పత్రికల్లో పని చేశారు. అందరిని ఆప్యా యంగా పలుకరించే వారు. మండే సురేష్ అంటే మల్కాజిగిరి, నేరేడ్ మెట్ లలో తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదమో. తన కలంతో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసు కుని రావడంతో పాటు సామా జిక చైతన్యం కోసం గొంతెత్తి పలు పాటలు పాడి ప్రజల్లో తన కంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. సామాజిక, ఆర్థిక, దోపిడీ, వివక్షత పట్ల మండే సురేష్ తన గళం విప్పారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ నాయకులు, సహచర జర్నలిస్టులు నేరేడ్ మెట్ కాకతీయ నగర్ లోని ఆయన నివాసానికి వెళ్ళి కడసారి ఆయన భౌతిక ఖాయాన్ని దర్శించి, పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. వినాయక్ నగర్ డివిజన్ కార్పొరే టర్ క్యానం రాజ్యలక్ష్మి, ఆయన పార్ధీవ దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదే విధంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన పార్థీవ దేహాన్ని సందర్శించి జోహార్లు అర్పించారు. రాష్ట్ర నాయకురాలు సలీమ, ఆయన పార్థీవ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. నివాళులర్పించిన వారిలో ఆమెతో పాటు ఫెడరేషన్ నాయకులు ప్రసాద్, మల్లేష్ గౌడ్, సత్య, సుధాకర్, సురేష్ తదితరులు ఉన్నారు. **లిసురేష్ మృతి పట్ల మైనంపల్లి సంతృాపం..** సీనియర్ జర్నలిస్ట్ మండే సురేష్ మృతి పట్ల మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గం ఇన్ ఛార్జి మైమైనంపల్లి హన్మంతరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశా రు. మృతుని ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. సురేష్ అంత్యక్రియలకు తన వంతు ఆర్థిక సహాయం అందజేస్తానని తెలిపారు. మృతుని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని మైనంపల్లి హన్మంతరావు ఆకాంక్షించారు.

# అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ



అమీర్ పేట,మేజర్ న్యూస్:అమీర్ పేట డివిజనులోని బాపూనగర్ లో సేవా భాయ్ సేవా సంఘ నవరాత్రి ఉత్సవ కమిటీ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తోంది.పండుగ ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని కాత్యాయనీ దేవిగా శుక్రవారం అలంకరించారు.ఈ క్రమంలో ఆలిండియా బంజారా సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ అమ్మవారి మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలను చేయించారు.వారితో పాటు మాజీ ఎస్టీ,ఎస్సీ కమిషన్ సభ్యుడు కిషన్ సింగ్,బిజెపి రాష్ట్ర నాయకుడు అన్ భిక్కునాథ్ నాయక్ పూజలో భాగస్వాములయ్యారు.అనంతరం నిర్వాహకులు వారిని సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు చరణ్ సింగ్,రాజేశ్ జాదవ్,కునాల్ రాథోడ్, హరి సింగ్,బాలు నాయక్,జగన్ సింగ్,మదన్ సింగ్ తదితరులున్నారు.

# ఇంద్రాణి శారదాంబ..జయ శుభకారిణి



నల్లకుంట, మేజర్ న్యూస్: నల్లకుంటలోని శంకరమఠంలో శ్రీ శారదా శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. శంకరమఠంలో కొలువైన శారదాంబ శుక్రవారం ఇంద్రాణి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.పండితులు వేద మంత్రాలతో కుంకుమార్చన నిర్వహించారు.సాయంత్రం జరిగిన కర్ణాటక గాత్ర కచేరీ భక్తులను అమితంగా ఆకట్టుకుంది.అంతకు ముందు బ్రహ్మశ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యం దేవి భాగవతం పై భక్తజనరంజకంగా ప్రవచించారు. ఈ కార్యక్రమంలో శంకరమఠం ధర్మాధికారి చింతలపాటి శ్రీనివాసమూర్తి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వనస్థలిపురంలో ఆర్ఎస్ బ్రదర్స్ అతిపెద్ద 15వ షోరూమ్ శుభారంభం






హైదరాబాద్, మేజర్‌న్యూస్: కుటుంబసమేత షాపింగ్‌లో మొదటి వరసలో ఉండే బ్రాండ్- ఆర్.ఎస్. బ్రదర్స్ సంస్థ తమ 15వ షోరూమ్‌ను హైదరాబాద్‌లో షాపింగ్ ప్రియులు ఎక్కువగా నివసించే వనస్థలిపురం ప్రాంతంలో ఓల్డ్ పనామా గోడౌన్స్ సమీపంలో ఉన్న బొమ్మిడి ఎల్కెట్ టవర్స్‌లో నేడు అంటే సెప్టెంబర్ 26వ తేదీన శుభారంభం చేసింది. ప్రముఖ సినిమా జంట అక్కినేని నాగచైతన్య, శోభిత ధూళిపాల అందాన్నీ, ఆకర్షణనూ ఇనుమడిరపజేస్తూ ఈ వేడుకకు విచ్చేశారు.ఈ సందర్భంగా నాగచైతన్య - "ఆర్.ఎస్. బ్రదర్స్ పేరు వింటే చాలు- సంప్రదాయం, విశ్వసనీయత, సరికొత్త ఫ్యాషన్లు గుర్తుకు వస్తాయి. ఈ సరికొత్త షోరూమ్ హైదరాబాద్ వనస్థలిపురం వాసులకు అద్భుతమైన షాపింగ్ గమ్యంగా నిలుస్తుంది అని చెప్పటంలో సందేహం లేదు" అన్నారు. అదేవిధంగా షోరూమ్‌లోని విశేషాల గురించి ప్రశంసిస్తూ శోభిత ధూళిపాలలి - "ఆర్.ఎస్. బ్రదర్స్ వారి ఈ సరికొత్త షోరూమ్ కేవలం వస్త్రాలకే పరిమితం కాదు. వేడుకలకు ప్రతిబింబం. పండుగలు మొదలుకుని వివాహాది శుభకార్యాల కలెక్షన్స్ వరకు కుటుంబంలోని అన్ని తరాల వారి అవసరాలకు అచ్చంగా సరిపోయే అనేక వైవిధ్యభరితమైన విశేషాలు ఈ షోరూమ్‌లో అడుగడుగునా అలరిస్తాయి! " అన్నారు. ఆర్.ఎస్. బ్రదర్స్ లిసంస్థాపకుడు, ఛైర్మన్ అయిన పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ- "సంప్రదాయాలను, ఫ్యాషన్లను ప్రతిబింబించే విధంగా మా 15వ షోరూమ్‌ను వనస్థలిపురంలో నెలకొల్పడం మాకెంతో గర్వకారణంగా ఉంది. ఈ ప్రాంతం లోని ప్రతి కుటుంబానికీ ఇది షాపింగ్ గమ్యం అవుతుందని మా గట్టి నమ్మకం" . ఆర్.ఎస్. బ్రదర్స్ లిసంస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ అయిన ఎస్. రాజమౌళి మాట్లాడుతూ- బి"అతి పెద్దదైన మా సరికొత్త షోరూమ్‌ను వనస్థలిపురంలో నెలకొల్పడం ద్వారా షాపింగ్‌లో వైవిధ్యాన్నీ, విలువలనూ మరో స్థాయికి తీసుకు వెళ్లామని చెప్పడానికి ఎంతో ఆనందిస్తున్నాం. ఫెస్టివల్ కలెక్షన్స్ మొదలుకుని వెడ్డింగ్‌వేర్ వరకు వనస్థలిపుర వాసులు కోరుకునే ప్రతి అంశం ఇక్కడ అత్యంత ప్రత్యేక స్థాయిలో లభిస్తుంది" అన్నారు.ఆర్.ఎస్. బ్రదర్స్ సంస్థాపకుడు, హోల్ టైం డైరెక్టర్ అయిన టి. ప్రసాదరావు మాట్లాడుతూ- "మంచి అభిరుచులు కలిగిన షాపింగ్ ప్రియులు హైదరాబాద్ నగరాన్ని విస్తరింపజేసిన ఈ వనస్థలిపురంలో నెలకొల్పిన మా అతిపెద్ద సరికొత్త షోరూమ్‌కు ఈ ప్రాంతంలోని కుటుంబాల వారిని సవినయంగా ఆహ్వానిస్తున్నాం. దసరా, దీపావళి, వివాహాది శుభకార్యాల సందర్భంగా మావద్ద చేసే షాపింగ్ మీకు పరిపూర్ణమైన ఆనందాన్నీ, శుభాన్నీ అందించగలదని ఆశిస్తున్నాం. భారతదేశ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన వివిధ ప్రాంతాల పట్టుచీరలు, ఫ్యాన్సీ చీరలు, మెన్స్, కిడ్స్ డిజైనర్ వేర్స్ మావద్ద సరసమైన ధరలకు లభిస్తాయి" అన్నారు.ఈ సందర్భంగా ఆర్.ఎస్. బ్రదర్స్ నిర్వాహక బృందం వనస్థలిపురం, ఓల్డ్ పనామా గోడౌన్స్ సమీపంలోని బొమ్మిడి టవర్స్‌లో శుభారంభం చేసుకున్న తమ అతిపెద్ద 15వ షోరూమ్‌కు కొనుగోలుదారులకు హృదయపూర్వక స్వాగతం పలికింది. వివిధ పర్వదినాలకు, వివాహాది వేడుకలకు తాము ప్రత్యేకంగా సిద్ధం చేసిన ప్రీమియర్ కలెక్షన్స్‌ను, లాభదాయక పథకాలను సద్వినియోగం చేసుకుని కుటుంబసమేత షాపింగ్ అనుభూతిని సొంతం చేసుకోవాల్సిందిగా కోరింది.,

# రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన రైల్వే రక్షణ దళం, దక్షిణ మధ్య రైల్వే

## ఈ శిబిరంలో రక్తదానం చేసిన సీనియర్ అధికారులతో సహా 35 మంది ఆర్.పి.ఎఫ్ సిబ్బంది.




హైదరాబాద్, మేజర్‌న్యూస్ : రైల్వే రక్షణ దళ వ్యవస్థాపక దినోత్సవం నేపథ్యంలో వారం రోజుల పాటు జరిగే వేడుకల్లో భాగంగా , ఒక రక్తదాన శిబిరం సెప్టెంబర్ 26 న సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమం దక్షిణ మధ్య రైల్వే ఇన్‌స్పెక్టర్ జనరల్ కమ్-ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ (పి.సి.ఎస్.సి) అరోమా సింగ్ ఠాకూర్ మార్గదర్శకత్వం, నాయకత్వంలో హైదరాబాద్లోనున్న తెరాపంత్ యువక్ పరిషత్ సమన్వయంతో జరిగింది. ఈ శిబిరంలో దాదాపు 35 మంది ఆర్.పి.ఎఫ్. సిబ్బంది రక్తదానం చేశారు. వీరిలో దక్షిణ మధ్య రైల్వే చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ ఎస్.జెడ్ ఖాన్, సికింద్రాబాద్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ ఎ. నవీన్ కుమార్, పి.సి.ఎస్.సి స్టాఫ్ ఆఫీసర్ యూ.కె. బంద్యోపాధ్యాయ, అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్/క్రైమ్ బి. సతీష్ ప్రభు, అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్/పి.ఎస్ విజయకుమార్ మొదలైన సీనియర్ అధికారులు కూడా ఉన్నారు. ఈ కార్యక్రమం చక్కటి సమన్వయంతో జరిగింది. దాని సజావైన అమలు, వాటిపై సమాజ ప్రభావానికి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా, హైదరాబాద్‌లోని వాసన్ ఐ కేర్ సమన్వయంతో కంటి పరీక్షా శిబిరం, నేత్రదానంపై అవగాహన ప్రచారం కూడా నిర్వహించబడ్డాయి.దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్

# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పాత మల్కా జిగిరిలోని హనుమాన్ వ్యాయామశాల వద్ద రూ 4 లక్షల అంచనా వ్యయంతో నూతనం గా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను శుక్ర వారం మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఇదే ప్రదేశంలో ఇటీవలే స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణం పూర్తి చేయడం జరి గిందన్నారు. ఇక్కడ అంధకారం అలుము కోవడం వల్ల మహిళలకు, పిల్లలకు ఇబ్బంది కాకుండా నూతన విద్యుత్ దీపాలు కోసం పోల్స్ వేసి దీపాలు అమర్చాలని ఆయన అధికారులకు సూచించారు. గతంలో వ్యాయామశాల ప్రతినిధులు తనకు ఇచ్చిన వినతి పత్రం మేరకు వారి అభ్యర్థన మేరకు ఇక్కడ వున్న ఖాళీ ప్రదేశంలో పార్క్ ను అభి వృద్ధి చేస్తామని, దీని కోసం నిధులు కూడా మంజూరైనట్లు ఆయన చెప్పారు. త్వరలోనే ఈ పనులు కూడా తాను ప్రారంభిస్తానని కార్పొరేటర్ శ్రవణ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఈ నవీన్, ఎలక్ట్రికల్ ఏఈ వెంకటేష్, రమేష్, నర్సింహా, విజయకుమార్, జైకృష్ణ, జ్ఞానేశ్వర్, బాలకృష్ణ, టింకూ, ఎల్లేష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, మేజర్‌న్యూస్: మిక్కిలినేని మను చౌదరీ ఐఎఎస్‌ను మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డితో కలిసి మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నేహ్రూనగర్ కాలనీకి ఎదురుగా, %చీఖీజ% కంపెనీ ప్రహరీగోడను అనుకోని ఉన్న TSIIC కీ సంబంధించిన మల్లాపూర్ గ్రామ సర్వే నెం 44, 45 లోని %చీఖీజ% వారు వదిలినటువంటి నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలము కబ్జాలకు గురవుతున్నది, ఇట్టి స్థలాన్ని అప్పట్లో %ఝా××జ% మౌలాలి %×ూాూా% వారికీ ప్రభుత్వం వారు అప్పగించడము జరిగింది అని ఆయన అన్నారు.ఇట్టి నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలాన్ని ప్రభుత్వం వారు స్వాధీనం చేసుకొని స్థానిక కాలనీ వాసులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాలు, పార్కును అభివృద్ధి చేస్తే స్థానిక ప్రజలకు చాల ఉపయోగకరంగా ఉంటుందని, స్థానిక ప్రజల కోరిక మేరకు తమరిని కోరడమైనది అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. %చీఖీజ% అనుకొని కడుతున్న ప్రవారీ గోడను ఆపాలని కోరారు. ఈ



కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, ఆకుల మహేందర్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణగూడ ఎక్సైజ్ స్టేషన్‌కు చేరిన ఢిల్లీ అక్రమ మద్యం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఢిల్లీ నుంచి నగరానికి అక్రమంగా వస్తున్న విదేశీ మద్యాన్ని డిటిఎఫ్ సిబ్బంది శుక్రవారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో పట్టుకున్నారు. వివరాల్లోకెళ్తే.. ముగ్గురు వ్యక్తులు ఢిల్లీ నుంచి అక్రమంగా తెచ్చిన మద్యాన్ని నారాయణగూడ పరిసర ప్రాంతాల్లో అమ్ముతూ గత కొంతకాలంగా సొమ్ము చేసుకుంటున్నారు. దీనిని గుర్తించిన ఎక్సైజ్ అధికారులు సికింద్రాబాద్ స్టేషన్ లో ఢిల్లీ నుంచి మద్యం తెస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నారు. ఇతని వద్ద నుంచి 20 రెడ్ లేబుల్ ప్రీమియం లిక్కర్ ను స్వాధీనం చేసుకున్నారు. వీరిని లోతుగా విచారించిగా అందిన సమాచారం మేరకు సుల్తాన్ బజార్ రిలయన్స్ స్మార్ట్ స్టోర్ సమీపంలో ఉన్న మరో నిందితుడి నుంచి 24 మద్యం బాటిల్ స్వాధీనం చేసుకున్నారు. మొత్తం వీటి విలువ సుమారు రూ. 2.2 లక్షలు గా ఉంటుందనీ సమాచారం. ఈ బాటిళ్లను, నిందితులను నారాయణ గూడా ఎక్సైజ్ స్టేషన్లో తదుపరి విచారణ కోసం అప్పగించినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ గుట్టును చేదించిన డిటిఎస్ సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ శాన్వాస్ కాసిం, ఈఎస్ పంచాక్షరి, ఏఈఎస్ శ్రీనివాసరావులు అభినందించినట్లుగా తెలిసింది.

# భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ

## తెలంగాణ ప్రజల తెగువను ప్రపంచానికి చాటిచెప్పి, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత



ఉప్పల్, మేజర్‌న్యూస్: తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా రామంతపూర్ రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బహుజన చైతన్యానికి, మహిళా శక్తికి ప్రతీకగా నిలిచిన చిట్యాల (చాకలి) ఐలమ్మ అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జోష్ణ నాగేశ్వర్ రావు, %దీ=ూ% పార్టీ రాష్ట్ర నాయకులు నాగేశ్వర్ రావు, సర్వ బాబు యాదవ్, చాంద్ పాషా, సూరం శంకర్, పవన్ కుమార్, దయాకర్ రెడ్డి రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం



చందానగర్,మేజర్ న్యూస్ : దసరా పర్వదినం సందర్భంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో చందానగర్ డివిజన్ లో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత అమ్మవారిని శుక్రవారం ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలు అమ్మవారిని దర్శించుకొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రజలంతా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని,అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, మారబోయిన రాజు యాదవ్, సుప్రజ ప్రవీణ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, చింతకింది రవీందర్ గౌడ్, మధుకర్, శేఖర్ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌సియు విద్యార్థి సంఘం ఎన్నికల్లో..... విజయం సాధించిన ఏబీవీపీ విద్యార్థులను

## సన్మానించిన ఏబీవీపీ జాతీయ సంస్థ కార్యదర్శి ఆషిష్ చౌహాన్,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో ఇటీవల జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఏబీవీపీ ప్యానెల్ ఎన్ఎస్ యుఐ,వామపక్ష విద్యార్థి సంఘాలను ఓడించి ఘన విజయం సాధించిన నేపథ్యంలో ఏబీవీపీ విద్యార్థులను ముఖ్య అతిథిగా హాజరైన ఏబీవీపీ జాతీయ సంస్థ కార్యదర్శి ఆషిష్ చౌహాన్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులంతా ఏకతాటిగా నిలిచి గత ఆరు సంవత్సరాలుగా ఎన్ ఎస్ యు ఐ మరియు లెఫ్ట్ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పడిన స్టూడెంట్ యూనియన్ ఫెయిల్యూర్ లను ఎండగడుతూ ఎబివిపి ని గెలిపించిన విద్యార్థులు. వామపక్ష విద్యార్థి సంఘాలు కూటమిగా ఏర్పడి కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి సంఘమైన ఎన్ ఎస్ యు ఐ తో చేతులు కలిపి ఏబీవీపీ ని ఓడించాలని అనేక కుట్రలకు ఈ విజయం చెంపపెట్టు లాంటిది అన్నారు.ఈ దేశంలోని యువత ఈ ఎన్నికల ద్వారా జాతీయవాదమే దేశానికి భద్రత అని మరొక్కసారి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు నిరూపించారు.మీకు ఏ అవసరం ఉన్నా తాము అండగా ఉంటామని ఉంటామని హామీ ఇచ్చారు.ఎప్పుడైనా తమ వద్దకు రావొచ్చని,అందరికీ అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్ రాందీన్,రంగారెడ్డి జిల్లా అర్బన్ వైస్ ప్రెసిడెంట్ మాదాపూర్ డివిజన్ సేవ పక్షం కన్వీనర్ గంగల రాధాకృష్ణ యాదవ్ ,రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, సీనియర్ నాయకురాలు వరలక్ష్మి ధీరజ్, సీనియర్ నాయకులు శ్రీరాములు, తిరుపతి,ప్రసాద్, రంగస్వామి, రమేష్, నిఖిల్ యాదవ్,డివిజన్ నాయకులు, స్థానిక నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
27 సెప్టెంబర్ 2025

# దేవి శరన్నవరాత్రి వేడుకలు ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలి : ఎమ్మెల్యే గాంధీ

## తుల్జా భవాని అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం






శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని తార నగర్ లో దసరా పర్వదినం సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ తుల్జా భవాని అమ్మ వారి దేవాలయంలో జరిగిన పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ శుక్రవారం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి వేడుకలు ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో , శాంతి సౌభాగ్యాలతో జీవించాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ ఆకాంక్షించారు. అదేవిధంగా ఎంతో ప్రసిద్ధి చెందిన తుల్జాభవాని అమ్మవారి ఆలయ పునరుద్ధీకరణ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని అతి త్వరలో చేపట్టబోతున్నామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తుల్జా భవాని టెంపుల్ ఈఓ సత్య చంద్ర రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్, గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చింతకింది రవీందర్ గౌడ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, రాజశేఖర్ రెడ్డి, వార్డు మెంబర్ కవిత గోపాలకృష్ణ, వార్డ్ మెంబర్ రాము, పవన్ గుప్తా, పాండు, రవి యాదవ్, కృష్ణ, నటరాజ్, కిరణ్ యాదవ్, శేఖర్, సంపత్, మల్లేష్ యాదవ్, శ్రీనాథ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు




కొండాపూర్,మేజర్ న్యూస్ : చాకలి ఐలమ్మ 130 జయంతి సందర్భంగా జడ్చర్ల పట్టణ కేంద్రంలో నిర్వహించడం జరిగినది, కార్యక్రమానికి నడిమింటి శ్రీనివాస్ నేషనల్ ధోబి రిజర్వేషన్ సన్ జాతీయ కన్వీనర్, స్థానిక 10వార్డు కౌన్సిలర్ కుమ్మరి రాజు పకీరక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జాంగిర్ పాషా, స్థానిక పట్టణ కమిటీ అధ్యక్షుడు శివకుమార్, స్థానిక రజక సంఘం నాయకులు కొట్టాడని నర్సింలు, లక్ష్మయ్య కోటకాడ కృష్ణయ్య, నడిమింటి గోపాల్, శేఖర్, బోనం శ్రీను, అమిస్తాపూర్ రాజు, గోపాల్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నడిమింటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు బడుగు బలహీన వర్గాలకు భూమికోసం, భుక్తి కోసం ప్రజల విముక్తి కోసం పోరాటం చేసిన మహా యోధురాలు రాష్ట్ర ప్రభుత్వం జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించడం సంతోషం, ఐలమ్మ స్ఫూర్తిని ప్రజల్లో నింపే విధంగా చైతన్యం రావాలని కోరారు. ట్యాంక్ బండ పైన ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, ఐలమ్మ సొంత జిల్లా జనగామ కు ఐలమ్మ జిల్లాగా నామకరణం చేయాలని కోరారు. ప్రభుత్వం రజకులను ఆర్థిక సామాజిక రాజకీయంగా వారికి తోడ్పాటు అందించాలని అన్నారు. అనంతరం జహంగీర్ పాష మాట్లాడుతూ ఐల్లమ్మ ఆశయాన్ని ప్రజల్లో స్ఫూర్తిగా నిలవాలని అన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు





హాఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : వీర వనిత చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా గా హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ హాఫీజ్ పేట్ లో రజక సంఘం ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్, బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం పోరాటం చేసిన వీర వనిత అని కొనియాడారు. ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరూ, స్ఫూర్తిగా తీసుకోవాలి, ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు దర్శన్ , బిక్షపతి , కృష్ణ, సత్యనారాయణ రు, రాజ్ కుమార్ , నవీన్, రవి ముదిరాజ్, అశోక్ నాయి, కుమ్మరి శ్రీశైలం,పెద్ద ఎత్తున రజక సంఘం యువకులు పాల్గొన్నారు

## మియాపూర్ పరిధిలో నీటి మునిగిన ప్రాంతాలను పరిశీలించిన సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాటర్ లాగింగ్ పాయింట్లను శుక్రవారం సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి పరిశీలించారు. మియాపూర్ మంజీరా పైపు లైన్ రోడ్డు నుంచి కొండాపూర్ మై హెూం మంగళ మార్గంలో రైల్వే అండర్‌పాస్‌ను పరిశీలించారు. ట్రాఫిక్ సిబ్బందికి అవసరమైతే వెంటనే ట్రాఫిక్ డైవర్షన్ అమలు చేయాలని ఆదేశించారు. అలాగే, నీరు తొలగించడానికి జీహెచ్ఎంసీ,హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ క్షీణించే అవకాశం ఉన్న బాటిల్‌నెక్ పాయింట్ల వద్ద రద్దీ తగ్గించే చర్యలు తీసుకోవాలని,వాహనదారులకు ఇబ్బంది కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ట్రాఫిక్ సజావుగా నడవడానికి, ముఖ్యంగా బాటిల్‌నెక్ పాయింట్ల వద్ద రద్దీ తగ్గించే చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ సిబ్బందిని ఆదేశించారు.



## వనస్థలిపురం ఆర్.ఎస్. బ్రదర్స్ 15వ షోరూమ్ ప్రారంభోత్సవంలో అక్కినేని నాగచైతన్య, శోభిత ధూళిపాల సందడి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం పనామా చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఆర్.ఎస్.బ్రదర్స్ వారి అతి పెద్ద 15వ షోరూమ్ శుక్రవారం ప్రారంభమయింది. ప్రముఖ సినిమా జంట అక్కినేని నాగచైతన్య, శోభిత ధూళిపాల లు హాజరై షో రూమ్ ను ప్రారంభించి సందడి చేశారు. ఈ సందర్భంగా నాగచైతన్య మాట్లాడుతూ ఆర్. బ్రదర్స్ పేరు వింటే చాలు సంప్రదారం, విశ్వసనీయత, సరికొత్త ఫ్యాషన్లు గుర్తుకు వస్తాయన్నారు. ఈసరికొత్త షో రూమ్ వనస్థలిపురం వాసులకు అద్భుతమైన షాపింగ్ గమ్యంగా నిలుస్తుందన్నారు. శోభిత ధూళిపాల మాట్లాడుతూ ఈ సరికొత్త షోరూమ్ కేవలం వస్త్రాలకే పరిమితం కాకుండా, వేడుకలకు ప్రతిబింబం అన్నారు. ఆర్.ఎస్. బ్రదర్స్ సంస్థాపకుడు, చైర్మన్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంప్రదాయాలను, ఫ్యాషన్లను ప్రతిబింబించే విధంగా మా షో రూమ్‌ను వనస్థలిపురంలో నెలకొల్పడం మాకెంతో గర్వకారణంగా ఉందన్నారు. ఆర్.ఎస్. బ్రదర్స్ సంస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. రాజమౌళి, సంస్థాపకుడు హోల్ టైం డైరెక్టర్ టి. ప్రసాదరావులు మాట్లాడుతూ అతి పెద్ద మా సరికొత్త షో రూమ్‌ను వనస్థలిపురంలో నెలకొల్పడం ద్వారా షాపింగ్‌లోవైవిధ్యాన్ని, విలువలను మరో స్థాయికి తీసుకువెల్తామన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



కూకట్ పల్లి మేజర్ న్యూస్: డిసైబ్లెడ్ రైట్స్ ఫోరం ఎబిలిటీ ఫెస్ట్ పండగను పురస్కరించుకొని నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.

ఉచిత మెగా హెల్త్ క్యాంపు ను నైపుడ్ ఆడిటోరియం,మనో వికాస్ నగర్ సికింద్రాబాద్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో దివ్యంగులను పరీక్షించే పరీక్షలు చేయడం జరిగింది.దీని లో 9 సంవత్సరాలనుండి 80 సంవత్సరాలవరకు ఉన్న 586 మందిని పరీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నైపెడ్ డైరెక్టర్ మేజర్ డాక్టర్ రామ్ కుమార్, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ, కొల్లి నాగేశ్వర్, ధనుంజయ, దివ్యంగుల అధ్యక్షులు శ్రీనివాస్, దివ్యంగుల సంఘ ప్రముఖులు అందరు పాల్గొన్నారు.రాందేవ్ రావ్ హాస్పిటల్స్ కన్సల్టెంట్స్, డిఎంవోలు నర్సులు, ఫార్మసీ స్టాఫ్, ల్యాబ్, దంత తదితర మొదలైన వారు పాల్గొని దివ్యంగులను పరీక్షించడం జరిగింది. ఈ క్యాంపు చేయడం చాలా ఆనందం గా ఉందని హాస్పటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ అన్నారు. దివ్యంగులకు మరింత సేవలు అందించాలని విక్రందేవ్రావు, మీరా రావ్, అపర్ణ రావ్, ప్రశాంత్ రెడ్డీ అన్నారు. క్యాంపు, రాందేవ్ రావు ఆసుపత్రి సీఈవో డాక్టర్ యోబు ప్రత్యేక పర్యవేక్షణలో జరిగింది. ఈ క్యాంపు లో డాక్టర్ మణి, డాక్టర్ అక్షిత, డాక్టర్ అయేషా, డాక్టర్ ప్రసన్న, ఎం. కల్పన, శ్రవణ్ రెడ్డి, భావన,రుక్మాల్ రూప, భాగ్య, సృజన, ఠాగూర్, నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి జిల్లా ఎంఆర్పీఎస్ ప్రధాన కార్యదర్శిగా వెలిమెల ప్రమోద్ మాదిగ



కొంపల్లి మేజర్ న్యూస్ : పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేపట్టిన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని, చేపట్టిన అన్నీ కార్యక్రమాలు విజయవంతం చేయడంలో కీలక భూమిక వహించిన వెలిమెల ప్రమోద్ సేవలను గుర్తించి శుక్రవారం ఎంఆర్పీఎస్ రాష్ట్ర కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగినది. ఈ నియామక పత్రాన్ని అంబేద్కర్ భవన్ లో అందజేశారు. ఈ సందర్భంగా ప్రమోద్ మాట్లాడుతూ ఇంత గొప్ప భాద్యతను అప్పజెప్పిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగకి, జిల్లా నాయకులకు, రాష్ట్ర నాయకులకు జిల్లా ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు,. నా పై ఉంచిన ఈ నమ్మకాన్ని ఎల్లవేళలా బాధ్యతగా నిర్వహిస్తానని తెలిపారు. ఇక ముందు చేపట్టే ఎటువంటి కార్యక్రమన్నాయిన విజయవంతం చేయడంలో నేను ముందు ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమం లో రామరపు శ్రీనివాస్ మాదిగ ఎంఆర్పీఎస్ రాష్ట్ర ఉపద్యక్షులు సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి, వి ఎస్ రాజు మాదిగ ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు, సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి. మైసగల్లా బుచేంద్ర మాదిగ ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎం ఎం ఎస్ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# ఐదవ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి రూపంలో దర్శనమిచ్చిన వెంగళరావునగర్ అమ్మవారు



వెంగళరావునగర్, మేజర్న్యూస్: వెంగళరావునగర్ ప్రధాన రహదారిలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి శ్రీ రామాంజనేయ స్వామి దేవస్థానం ఆవరణలో ఉన్న శ్రీశ్రీశ్రీ దుర్గా భవానీ అమ్మవారి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారిని భక్తులు ప్రత్యేక అలంకరణలతో నిత్యం అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తున్నారు. కాగా, అయిదవ రోజైన శుక్రవారం అమ్మవారు శ్రీ మహాలక్ష్మీదేవి రూపంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో గుమ్మడిదల సుధాకర్ పర్యవేక్షణలో ఆలయ పండితులు వేద మంత్రాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

# శ్రీ రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలు

జీడిమెట్ల మేజర్ న్యూస్ : శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో శుక్రవారం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీ రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, శ్రీ రామాంజనేయ యువజన సంఘం చైర్మన్ కె.యం.ప్రతాప్ లు విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి మండపం వద్ద, నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించి, భక్తులకు అన్న సమారాధన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో నేడు ఐదవ రోజున అన్నపూర్ణాదేవి అవతారం సందర్భంగా, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు శ్రీ రామాంజనేయ యువజన సంఘం వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు, కుత్బుల్లాపూర్ గ్రామవాసులు, తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న మాగంటి సునీత వేడుకల్లో కార్పొరేటర్ దేదీప్య తదితరులు



వెంగళరావునగర్, మేజర్న్యూస్: డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీలో శుక్రవారం రాత్రి జరిగిన బతుకమ్మ సంబురాలకు దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత హాజరయ్యారు. ఆమెతోపాటు స్థానిక కార్పొరేటర్ దేదీప్య తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం కాలనీ సంక్షేమ సమితి మహిళా విభాగ ం వారితో కలిసి మాట్లాడారు. కాగా, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ మాగంటి సునీతను తమ పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా ఆమె కార్యక్రమాలకు ప్రాధాన్యత సంతరించుకుంది. మాగంటి సునీత వెంట పార్టీ మహిళా కార్యకర్తలు, కాలనీ మహిళలు, సంక్షేమ సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో నూతన సంక్షేమ సంఘాలు కీలకం : ఎమ్మెల్యే వివేకానంద



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అభివృద్ధిలో నూతన సంక్షేమ సంఘాలు కీలకంగా వ్యవహరించాలని, మీకు ఎల్లవేళలా అండగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శుక్రవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి 2 బిహెచ్కె సముదాయం 8వ బ్లాక్ నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం 8వ బ్లాక్ నూతన కమిటీ కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ సముదాయంలో సమస్యల పరిష్కారంలో ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు సంక్షేమ సంఘం సభ్యులు వారధిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎనిమిదవ బ్లాక్ నూతన చైర్మన్ సౌమ్య, వైస్ చైర్మన్ దమయంతి, ప్రధాన కార్యదర్శి తస్లీమ్ బేగం, కోశాధికారి ప్రమీల, సభ్యులు అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

# చలసాని భారతి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు





నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఆదర్ష్ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు చాలసాని భారతి తన పుట్టినరోజు సందర్బంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం నిజాంపేటలోని హిటెన్షన్ రోడ్లో వృద్ధాశ్రమంలో, అనాథాశ్రమంలో ఆమె తన జన్మదిన వేడుకల్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సం దర్బంగా భారతి మాట్లాడుతూ పిల్లలు పెద్దలతో తన జీవితంలోని ప్రత్యేక రోజును జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ పిల్లలతో వారి ప్రత్యేక రోజులను జరుపుకోవాలని సూచించారు. వారి ముఖాల్లో ఆనందం, చిరునవ్వు మీ ప్రత్యేక రోజులను పెద్ద హొటళ్లలో జరుపుకోవడం కంటే ఎక్కువ సంతృప్తిని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ గూడూరు శ్రీలత, జాయింట్ సెక్రటరీ పద్మకాంతి, ఈసీ సభ్యులు సుజాత, నాగలక్ష్మి, ఫణి తదితరులు పాల్గొన్నారు.

# కూన శ్రీశైలం గౌడ్ కు బతుకమ్మ, దసరా ఉత్సవాలకు ఆహ్వానం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను తన నివాసం వద్ద పలువురు కలిసి బతుకమ్మ, దసరా ఉత్సవాలకు ఆహ్వానించారు. శుక్రవారం గాజులరామారం, షాపూర్ నగర్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు బతుకమ్మ ఉత్సవాలకు ముఖ్యతిధిగా ఆహ్వానించారు. అలాగే వీనస్ ఎంక్లేవ్ కాలనీ వాసులు దసరా ఉత్సవాలకు ముఖ్యతిధిగా పాల్గొనాలని మాజీ ఎమ్మెల్యేని కోరడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానాన్ని స్వీకరించి సాను కూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్ గుప్తా, శేఖర్, వల్లపు వేణు, సురేష్, శేఖర్, తాటి చంద్రకాంత్, హర్ష గుప్తా, లక్ష్మణ్, ఆనంద మారుతి, ప్రియాంక, శిల్ప, నియోజకవర్గం ప్రజలు, స్థానికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

కూకట్ పల్లి మేజర్ న్యూస్: డిసైబ్లెడ్ రైట్స్ ఫోరం ఎబిలిటీ ఫెస్ట్ పండగను పురస్కరించుకొని నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఉచిత మెగా హెల్త్ క్యాంపు ను నైపుడ్ ఆడిటోరియం,మనో వికాస్ నగర్ సికింద్రాబాద్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో దివ్యంగులను పరీక్షించే పరీక్షలు చేయడం జరిగింది.దీని లో 9 సంవత్సరాలనుండి 80 సంవత్సరాలవరకు ఉన్న 586 మందిని పరీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నైపెడ్ డైరెక్టర్ మేజర్ డాక్టర్ రామ్ కుమార్, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ, కొల్లి నాగేశ్వర్, ధనుంజయ, దివ్యంగుల అధ్యక్షులు శ్రీనివాస్, దివ్యంగుల సంఘ ప్రముఖులు అందరు పాల్గొన్నారు.రాందేవ్ రావ్ హాస్పిటల్స్ కన్సల్టెంట్స్, డిఎంవోలు నర్సులు, ఫార్మసీ స్టాఫ్, ల్యాబ్, దంత తదితర మొదలైన వారు పాల్గొని దివ్యంగులను పరీక్షించడం జరిగింది. ఈ క్యాంపు చేయడం చాలా ఆనందం గా ఉందని హాస్పటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ అన్నారు. దివ్యంగులకు మరింత సేవలు అందించాలని విక్రందేవ్రావు, మీరా రావ్, అపర్ణ రావ్, ప్రశాంత్ రెడ్డీ అన్నారు. క్యాంపు, రాందేవ్ రావు ఆసుపత్రి సీఈవో డాక్టర్ యోబు ప్రత్యేక పర్యవేక్షణలో జరిగింది. ఈ క్యాంపు లో డాక్టర్ మణి, డాక్టర్ అక్షిత, డాక్టర్ అయేషా, డాక్టర్ ప్రసన్న, ఎం. కల్పన, శ్రవణ్ రెడ్డి, భావన,రుక్మాల్ రూప, భాగ్య, సృజన, ఠాగూర్, నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోడ్డుపై ప్రయాణం నరకప్రాయం

- ఎక్కడ చూసినా గుంతలే.. - వర్షం పడితే భయాందోళన కలిగిస్తున్న అటువైపు ప్రయాణం - హయత్ నగర్ - ఇంజాపూర్ రోడ్డులో అన్నీ గుంతలే - పట్టించుకోని అధికారులు



హయత్ నగర్, మేజర్ న్యూస్ః ఆరోడ్డులో ఎక్కడ చూసినా గుంతలే దర్శనమిస్తున్నాయి. మోకాలిలోతు గుంతల్లో ప్రయాణించాల్సి రావడంతో నడుములు విరుగుతున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. పలు అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. హయత్ నగర్ నుంచి ఇంజాపూర్ రోడ్డులో పదుల సంఖ్యలో గుంతలు ఉండడమే కాకుండా పై నుంచి వచ్చే వరద నీటితో ఆ గుంతలను దాటాలంటేనే వాహనదారులు ప్రత్యక్ష నరకం అనుభవిస్తున్నారు.

ఎక్కడ చూసినా గుంతలే..

మండల కేంద్రమైన హయత్ నగర్ నుంచి తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్ రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారింది. ఇటువైపుగా పెద్దపెద్ద వాహనాలు, ద్విచక్రవాహనాలు, కార్లలో వెళ్లాలంటే ఆ గుంతల్లో దిగాల్సిందే. గతంతో ఈ రోడ్డు వేసినా ఇటీవల కురిసిన వర్షాలకు పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి సమస్యకు కారణమవుతున్నాయి.

చినుకుపడితే అంతే..

చినుకుపడితే గుంతల్లో నీరు నిలబడిపోతోంది. అంతేకాకుండా పై నుంచి వచ్చే వరద నీరు వెళ్లేందుకు దారి లేకపోవడంతో రోడ్డుపై నుంచే రోడ్డు పక్కనే ఉన్న వెంచర్‌లోకి వెళ్లి ప్లాట్లలో నీరు నిలుస్తోంది. వరద ప్రవాహంతో ఈ రోడ్డుపై గుంతలు ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మోకాల్లోతు వర్షం నీరు నిల్వ ఉంటుండడంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. ఈ ప్రాంతాన్ని పరిశీలించిన అధికారులు..ఇటీవల కురిసిన వర్షాలకు పెద్దపెద్ద గుంతలు ఏర్పడి ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. రెండు రోజుల క్రితం ఈ రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్





ఏర్పడడంతో స్థానికులు అధికారులకు సమాచారం అందించారు. అయితే, ఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది పెద్దపెద్ద లారీలను వెనక్కు పంపించారు. ట్రాఫిక్ జామ్ పెరుగుతుండడంతో పాటు గుంతలు కూడా భారీగా అయ్యాయని, నడుము లోతు గుంతలు ఏర్పడ్డాయని ఈ రోడ్డు ప్రమాదకరంగా ఉందని వారు తెలిపారు. ప్రయాణికులు ఈ రోడ్డులో వెళ్లేందుకు వీలు లేకుండా ఉందని కూడా అధికారులు తెలిపారు. కానీ, ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు, ప్రయాణికులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఐకమత్యంతోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే వివేకానంద



గాజులరామారం మేజర్ న్యూస్ : ఐకమత్యంతో ఉంటే అభివృద్ధి సాధ్యపడుతుందని, సమస్యలు పరిష్కారం అవుతాయని బిఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శుక్రవారం 125 గాజులరామారం డివిజన్ ప్రొఫెసర్ జయశంకర్ నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐకమత్యంతోనే వేగవంత అభివృద్ధి సాధ్యమని, కాలనీ వాసులంతా ఒక్కతాటిపై ఉన్నపుడే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అద్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, చందు సుంకరి, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, దులప్ప, నవీన్, శివా నాయక్, ప్రసాద్, గౌస్, నూతన అధ్యక్షులు బి. సంగమేశ్ (మహేష్), ఉపాధ్యక్షులు శ్రీను, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శి శరణప్ప, కార్యనిర్వాహక కార్యదర్శి ప్రభాకర్ ఇతర సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఫేస్ 1 లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించారు. ఆరోగ్య కేంద్రముకు కావలసిన సౌకర్యాలను ఆయనకు తెలియజేయడం జరిగింది. వెంటనే ఆయన స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్లు కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని ఎవరైతే దర్శించుకుంటారో వారికి అష్టైశ్వర్యాలు : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : విజయదశమి మహోత్సవంలో భాగంగా ఐదవ రోజు శ్రీ మహాలక్ష్మి అమ్మవారు గజ వాహనంలో భక్తులను అనుగ్రహిస్తుందని, ఈ రోజు ఎవరైతే అమ్మవారిని దర్శించుకుంటారో వారికి అష్టైశ్వర్య భోగభాగాలు కలుగుతాయని ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం నిజాంపేట్ లో వెలసినటువంటి పురాతనమైనటువంటి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం నందు అద్భుతమైనటువంటి కుబేర పాసుపతం హోమం నిర్వహించారు. ఈ యొక్క చండీ హోమంలో కొలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఓ పక్క



ప్రసాదాలతో మంగళ తోరణాలతో మంగళ వాయిద్యాలతో అమ్మవారి యొక్క విజయదశమి అంగరంగ వైభవంగా జరుగుచున్నవి. ఈ కార్యక్రమంలో కొలన్ భద్రారెడ్డి, ఈ రోజు అన్నదాతలు కొలన్ రాఘవేంద్ర రెడ్డి, మేఘనా రెడ్డి, ఐశ్వి,అయాతి, సరిత, నరేంద్ర రెడ్డి, సుప్రియ, మన్విత్ రెడ్డి మరియు బొర్రా అశోక్, యాదిలాల్,త్రిపాలయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, నిజాంపేట్ గ్రామ పెద్దలు గ్రామస్తులు భక్తులు భారీగా పాల్గొన్నారు.

## భగ్యరాధి డిగ్రీ కాలేజీలో బతుకమ్మ సంబురాలు



కొంపల్లి మేజర్ న్యూస్ : భగ్యరాధి డిగ్రీ కాలేజీలో బతుకమ్మ పండుగను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు సంప్రదాయ పద్ధతిలో బతుకమ్మను అందంగా అలంకరించి, బతుకమ్మ పాటలతో నృత్యాలు చేస్తూ పండుగ ఉత్సాహాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రాంగణం బతుకమ్మలతో, పూల సువాసనలతో కళకళలాడింది. ఈ కార్యక్రమానికి ప్రధానాధ్యక్షులుగా కాలేజీ ప్రిన్సిపాల్ నవీన్ రాజ్, డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్ లు పాల్గొన్నారు. అలాగే బోధనా, బోధనేతర సిబ్బంది అందరూ ఈ వేడుకల్లో భాగమై, తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నవీన్ రాజ్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ మన తెలంగాణ ప్రత్యేకతను ప్రతిబింబించే పండుగ అని అన్నారు. ఇలాంటి సంప్రదాయ వేడుకలు విద్యార్థులలో సాంస్కృతిక అవగాహన పెంపొందించడంతో పాటు, ఐక్యతను పెంచుతాయని అన్నారు. అనంతరం డైరెక్టర్ నల్ల జయశంకర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా, సంప్రదాయాలు, సంస్కృతి పట్ల ఆసక్తి చూపడం ఎంతో ఆనందకరమన్నారు. ఈ తరహా కార్యక్రమాలు మన సంస్కృతిని తరతరాలకు అందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు బతుకమ్మ చుట్టూ నృత్యాలు చేస్తూ ఆనందోత్సాహాలతో కాలేజీ ప్రాంగణాన్ని సందడిగా మార్చారు.

# పెద్దేముల్ రైతులకు తట్టెపల్లి పీఏసీఎస్ ద్వార పంట రుణాలు

పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 26)ః పెద్దేముల్ మండల తట్టెపల్లి ప్రాథమిక సహకార సంఘంలో తట్టెపల్లి పరిదిలోని రైతులకే కాకుండా పెద్దేముల్ మండలంలోని అన్ని గ్రామాల రైతులకు పంట రుణాలు అందచేయడం జరుగు తుందని తట్టెపల్లి పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం తట్టెపల్లి ప్రాథమిక సహకార సంఘం మహజన సభలో ఆయన ముఖ్య అథితిగా హాజరై మాట్లాడుతూ పంట రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లిస్తే బ్యాంకు అభివృద్ధితో పాటు పంట రుణాలు సకాలంలో అందచేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే తట్టెపల్లి ప్రాథమిక సహకార సంఘం ద్వార పెద్దేముల్ మండల బుద్దారం, తింసాన్‌పల్లి, గాజీపూర్‌తో పాటు పలు గ్రామాల రైతులకు రూ.7లక్షల 90 వేలు పంట రుణాలు అందచేయడం జరిగిందన్నారు.ప్రభుత్వం యూరియ సక్రమంగా పంపిణి చేయక రైతులకు సకాలంలో అందచేయడంతో పాటు అనుకున్నంత యూరియ అందచేయలేదన్నారు. ప్రతి రైతుకు ఒకటి, రెండు బస్తాల యూరియ తప్పకుండా ఇవ్వడం జరిగిందన్నారు. యూరియ పంపిణిలో ఏ మైన అవకతవకలు జరిగినట్లు రుజువు చేయిస్తే బ్యాంకు సిబ్బంది పై చర్యలు తీసుకోవడంతో పాటు వారిని సస్పెండ్ చేయించడం జరుగుతుందన్నారు. పెద్దేముల్ మండల రైతులకు పంట రుణాలతో పాటు ట్రాక్టర్, కోళ్ల ఫామ్ షెడ్‌లకు రుణాలు కూడ ఇవ్వడం జరుగుతుందన్నారు.వికారాబాద్ జిల్లాలోని పెద్దేముల్ మండలంలో రైతులు అధికంగా చెరుకు పంటను సాగుచేస్తున్నందున నాబార్డు నిధులతో తట్టెపల్లి ప్రాంత పరిదిలో చెరుకు ఫ్యాక్టరీ ఏర్పాటు చేసుకు నేందుకు ప్రభుత్వ భూమి చూయించాలని వికారా బాద్ జిల్లా కలెక్టర్‌కు ప్రపోజర్ ఇవ్వడం జరిగింద న్నారు. తట్టెపల్లి సంఘ పరిదిలో మొత్తం 820 మంది సభ్యులు ఉండగా, 720 మంది రైతుల ద్వార పంట రుణాలు రికవరి చేయించడం జరిగిందన్నారు. రూ.270 కంటే ఒక్క రుపాయి యూరియ విక్రయాలు చేసినట్లు రైతులు చూయిస్తే సంబందిత అధికారులపై చర్యలు తప్పవన్నారు. వైస్ చైర్మన్ ఆంజప్ప, డైరక్టర్ ఉప్పరి మల్లెశంలు మాట్లాడుతూ రైతులు అప్పులు తీసుకోని వదులడం కాదు... సకాలంలో కట్టడం కూడ నేర్చుకోవా లన్నారు. గత జనరల్ బాడి సమావేశంలో రైతులు అడిగిన ప్రశ్నలను అధికారులు సమాదనం ఇవ్వాలని, ఇవ్వక పోతే వారిని సమావేశంలో నిలదీయడం జరుగుతుందన్నారు.

తట్టెపల్లి ప్రాథమిక సహకార సంఘంలో పంట రుణాలు తీసుకునే రైతులకు తప్పకుండా ఇన్స్‌రెన్స్ ఉండేల అధికారులు చూడాలని ఆంజయ్య అధికారులను కోరారు.